www.citytimesnews.com
# సిటీ టైమ్స్
తెలుగు దినపత్రిక
Hyderabad | Adilabad | Rangareddy | Nalgonda | Medak | Mahaboobnagar | Karimnagar | Warangal | Khammam | Nizamabad
సంపుటి - 26 | సంచిక - 44 | హైదరాబాద్ | శుక్రవారం | తేదీ:13.02.2026 | పేజీలు 8 | వెల రూ.3 | epaper.citytimesdaily.com

## భద్రాచలంలో 'బాలభీముడు'



4లో..

## కార్మికుల కష్టంతోనే ఈ దేశం నడుస్తోంది

- పీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్
- కార్మికుల హక్కులను ధారదత్తం చేస్తున్నరు
- ప్రధానమంత్రి నరేంద్రమోదీ పై ఫైర్
- ప్రైవేటు వ్యక్తులకు హక్కులు ఇచ్చేస్తున్నరు

9లో..

## 44వేలకు పైగా జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు

- అక్రిడిటేషన్ ప్రక్రియ మరింత పారదర్శకంగా
- అర్హులందరికీ న్యాయం
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి

8లో..



**హైదరాబాద్, సిటీ టైమ్స్**

రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకూ అక్రిడిటేషన్ కార్డు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

## ఇయ్యాల్నే కౌంటింగ్

- ఫలితాలపై సర్వత్రా ఉత్కంఠ
- ఉదయం 8 గంటల నుంచి కౌంటింగ్ స్టార్ట్
- కౌంటింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్
- ఎన్నికల సంఘం పకడ్బందీ ఏర్పాట్లు
- సూపర్ వైజర్లు, అసిస్టెంట్ల నియామకం
- అభ్యర్థులు, వారి ఎలక్షన్ ఏజెంట్లు, కౌంటింగ్ ఏజెంట్లకు ఎంట్రీ

2లో..




**హైదరాబాద్, సిటీ టైమ్స్**

రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధమైంది. శుక్రవారం ఉదయం 8 గంటలకు నిర్దేశిత కేంద్రాల్లో లెక్కింపు ప్రక్రియ ప్రారంభం కానుంది. ఇందుకోసం ఎన్నికల సంఘం పకడ్బందీ ఏర్పాట్లు సిద్ధం చేసింది.కౌంటింగ్ కోసం అవసరమైన సూపర్ వైజర్లు, అసిస్టెంట్లను నియమించారు. శాంతిభద్రతల పరిరక్షణకు కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు.... కేంద్రాల వద్ద బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 163 (నిషేధాజ్ఞలు) అమలు చేస్తారు. కౌంటింగ్ హాల్ లోపలికి కేవలం సూపర్ వైజర్లు, అసిస్టెంట్లు, అభ్యర్థులు, వారి ఎలక్షన్ ఏజెంట్లు, కౌంటింగ్ ఏజెంట్లకు మాత్రమే అనుమతి ఉంటుంది. వీరందరూ తప్పనిసరిగా జారీ చేసిన పాసులు కలిగి ఉండాలి. మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను లోపలికి అనుమతించరు. స్ట్రాంగ్ రూమ్‌ల వెలుపల వెబ్‌కాస్టింగ్ ఏర్పాట్లు చేశారు.

# నేనే రాజు నేనే మంత్రి

## పదిన్నరేళ్లపాటు నేనే సీఎం
## నాకు పోటీ ఎవరూ లేరు
## సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు

- ఫోన్ ట్యాపింగ్ కేసు తుది దశకు చేరుకుంది
- చట్టప్రకారమే కేసీఆర్ ను జైల్లో పెడ్తాం
- కేసీఆర్‌పై నాకు కక్ష సాధింపు లేదు
- కేసీఆర్, హరీశ్ కోరినట్లుగా ప్రభుత్వం నడువదు
- కేసీఆర్ హయాం నుంచే సింగరేణికి బకాయి
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నన్నెందుకు అడుగుతున్నారు?
- పదేండ్లు సీఎంగా కేసీఆర్ ఉన్నారుగా..
- ఫోన్ సంభాషణలు వింటే ఆయుష్షు తగ్గుతుంది



**న్యూఢిల్లీ, సిటీ టైమ్స్**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ టూర్‌లో ఉన్న మీడియాతో చిట్ చాట్ మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి.. తనకు ఎవరూ పోటీ కాదని తేల్చి చెప్పారు. తెలంగాణకు పదిన్నర ఏళ్ల పాటు తానే ముఖ్యమంత్రిగా ఉంటానని స్పష్టం చేసిన రేవంత్ రెడ్డి.. తెలంగాణకు నేనే రాజు.. నేనే మంత్రి అని వెల్లడించారు. దేశంలో 2029లో జమిలీ ఎన్నికలు రాబోతున్నాయని మరోసారి సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అదే సమయంలో కేసీఆర్ కుటుంబంపై స్పందించిన ముఖ్యమంత్రి.. తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు.. చివరి దశకు చేరినట్లు పేర్కొన్నారు. దర్యాప్తు ఆధారంగానే ఏ కేసులోనైనా ముందుకెళ్తామని స్పష్టం చేశారు.

**నిబంధనల ప్రకారమే చర్యలు**

మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తమకు ఎలాంటి కక్ష సాధింపు లేదని తేల్చి చెప్పిన రేవంత్ రెడ్డి.. ఒకవేళ కేసీఆర్‌ను జైలులో వేయాలని అనుకుంటే నిబంధనల ప్రకారమే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కేంద్ర ప్రభుత్వం.. బీఆర్ఎస్‌పై తీవ్ర ఆరోపణలు చేసినట్లు గుర్తు చేసిన రేవంత్ రెడ్డి.. కాళేశ్వరం అవినీతి కేసుతోపాటు.. ఫార్ములా ఈకార్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను విచారణ చేసిన ఈడీ అధికారులు.. కేసీఆర్, కేటీఆర్‌లను ఎందుకు విచారణ చేయడం లేదని ప్రశ్నించారు.

**కోరినట్లుగా ప్రభుత్వం నడువదు**

కేసీఆర్, హరీశ్ రావు కోరినట్లుగా ప్రభుత్వం నడువదని రేవంత్ రెడ్డి అన్నారు. కాళేశ్వరం అక్రమాలు, ఫార్ములా ఈరేసుపై కేంద్ర ప్రభుత్వం చర్యలు ఎక్కడా అని ప్రశ్నించారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను విచారించిన ఈడీ, కేటీఆర్‌ను ఎందుకు విచారించడం లేదో చెప్పాలన్నారు. త్వరలోనే అన్ని డాక్యుమెంట్లను సభలో పెడతానని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాం నుంచే సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం బకాయి ఉందని తెలిపారు. పదేళ్ల పాటు కేసీఆర్‌ను ఆ విషయం గురించి అడగకుండా కిషన్ రెడ్డి తనను అడుగుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

9లో..

## మామునూరు ఎయిర్‌పోర్టు వర్క్స్ స్టార్ట్ చేయండి

- భూ సేకరణ పూర్తయింది
- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడితో సీఎం రేవంత్
- కొత్తగూడెం ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి
- పాల్వంచలో స్థలం గుర్తించినట్లు వివరణ

2లో..



**న్యూఢిల్లీ, సిటీ టైమ్స్**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి .. ఢిల్లీ పర్యటన బిజీ బిజీగా సాగుతోంది. ఈ క్రమంలోనే పలువురు కేంద్రమంత్రులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమై చర్చిస్తున్నారు.

## అర్వింద్, జగ్గారెడ్డిపై కేసులు

- పోలీసులపై ఇద్దరూ అనుచిత వ్యాఖ్యలు
- కేసు నమోదు చేసిన పోలీసులు
- కొనసాగుతున్న విచారణ
- ఆధారాలు సేకరిస్తున్న పోలీసులు

6లో..




**హైదరాబాద్, సిటీ టైమ్స్**

నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. హరిచరణ్ మార్వాడీ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో జరిగిన ఘటనను ఎలక్షన్ కమిషన్ సీరియస్‌గా తీసుకుంది.

## కొత్త సర్పంచ్‌లకు కేంద్రం మరో గుడ్‌న్యూస్

- రెండో విడత 15వ ఆర్థిక సంఘం నిధులు
- మరో రూ.387 కోట్లను రిలీజ్
- తొలి విడతలో రూ.259.36 కోట్లు

2లో..



## మేడారం జాతర హుండీల ఆదాయం రూ.13 కోట్లు

- గత జాతరతో సమానంగా ఆదాయం
- 5వ తేదీ నుంచి హుండీల లెక్కింపు
- హన్మకొండలోని టీటీడీ మండపం వేదికగా..
- మొత్తం 828 హుండీలను తెరిచి లెక్కింపు

7లో..



**హనుమకొండ, సిటీ టైమ్స్**

ఆసియాలోనే అతిపెద్ద జాతరగా పేరొందిన మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర హుండీ లెక్కింపు ప్రక్రియ బుధవారంతో ముగిసింది. ఈ నెల 5వ తేదీ నుంచి హనుమకొండలోని టీటీడీ కల్యాణ మండపంలో లెక్కింపు ప్రక్రియను కొనసాగించారు. మొత్తం 828 హుండీలను తెరిచి నగదు, ఆభరణాలను లెక్కించారు.వారం రోజుల పాటు సుమారు 400 మంది సిబ్బంది దేవాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య మేడారం హుండీలను లెక్కింపను పూర్తి చేశారు.

## పార్టీ వెన్నెముక కార్యకర్తలే

- ఎమ్మెల్యేలు పోయినా కార్యకర్తలే ప్రధానం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ఎగిరేది మాత్రం ఖచ్చితంగా గులాబీ జెండానే
- కార్పొరేషన్లలో గెలుపు బీఆర్ఎస్ దే
- తెలంగాణకు కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష

2లో..



**హైదరాబాద్, సిటీ టైమ్స్**

హైదరాబాద్ మహానగరంలో రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో ఒకటి కాదు, ఎన్ని కార్పొరేషన్లు చేసినా ఎగిరేది మాత్రం ఖచ్చితంగా గులాబీ జెండానేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన యువ నాయకుడు విజయ్ కుమార్ రెడ్డి తన అనుచరులతో కలిసి గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలోకేటీఆర్ వారికి గులాబీ కండువా కప్పి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. ఎమ్మెల్యేలు పోయినా.. పార్టీ వెన్నెముక కార్యకర్తలేనన్నారు.

## నాకు ఎలాంటి సంబంధం లేదు

- మంత్రి వాకిటి శ్రీహరి
- మహదేవప్ప మృతి వ్యవహారం
- కావాలంటే కాల్‌డేటాను చెక్ చేసుకోవచ్చు
- పోస్ట్‌మార్టం రిపోర్ట్‌లో విషయాలు తెలుస్తయ్



8లో..



# పార్టీ వెన్నెముక కార్యకర్తలే

హైదరాబాద్, సిటీ టైమ్స్

హైదరాబాద్ మహానగరంలో రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో ఒకటి కాదు, ఎన్ని కార్పొరేషన్లు చేసినా ఎగిరేది మాత్రం ఖచ్చితంగా గులాబీ జెండానేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన యువ నాయకుడు విజయ్ కుమార్ రెడ్డి తన అనుచరులతో కలిసి గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలోకేటీఆర్ వారికి గులాబీ కండువా కప్పి పార్టీలో చేరారు.

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. ఎమ్మెల్యేలు పోయినా.. పార్టీ వెన్నెముక కార్యకర్తలేనన్నారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పార్టీని వీడినా, కార్యకర్తలు మాత్రం చెక్కుచెదరకుండా కేసీఆర్ నాయకత్వంలోనే ఉన్నారని ప్రశంసించారు. మొత్తం హైదరాబాద్‌లోనే శేరిలింగంపల్లి నియోజకవర్గం పార్టీకి నంబర్ వన్ కోటగా నిలిచింది. స్వార్థ ప్రయోజనాల కోసం కొందరు వెళ్లినా, బంగారం వంటి కొత్త నాయకులు వందల సంఖ్యలో పార్టీలో చేరుతున్నారు. శేరిలింగంపల్లిలోని 24 డివిజన్లలో క్లీన్ స్వీప్ చేసే సత్తా మనకుందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.

**తెలంగాణకు కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష..**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలతో అరిచేతుల వైకుంఠం చూపి అధికారం దక్కించుకుందని కేటీఆర్ విమర్శించారు. మరోవైపు బీజేపీ 12 ఏళ్లుగా తెలంగాణకు 12 పైసల పని కూడా చేయలేదని, అది 'పూజకు పనికిరాని పువ్వు' అని ఎద్దేవా చేశారు. 'వెట్టి పనికైనా, మట్టి పనికైనా మనోడే ఉండాలి' అన్న నానుడిని గుర్తు చేస్తూ, తెలంగాణకు కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని కేటీఆర్ పేర్కొన్నారు. నగరంలో శాంతిభద్రతలు అదుపు తప్పాయని కాంగ్రెస్ పాలనలో హైదరాబాద్ ప్రతిష్ట దెబ్బతింటోందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. పట్టపగలే సుల్తాన్ బజార్ ఎస్‌బీఐ బ్రాంచ్‌లో దోపిడీలు, చందానగర్‌లో జ్యువెలరీ షాపులపై దాడులు, హత్యలు జరుగుతున్నాయని మండిపడ్డారు. రాష్ట్రంలో వ్యాపారాలు, వాణిజ్య సంస్థలు కుదేలయ్యాయని, కొత్త కొలువులు రాకపోగా ఉన్నవి పోయే పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు.

**డివిజన్ల వారీగా సమావేశాలు..**

త్వరలో రాబోయే కార్పొరేషన్ ఎన్నికల కోసం డివిజన్ల వారీగా సమావేశాలు నిర్వహించి పార్టీని మరింత పటిష్టం చేస్తామన్నారు కేటీఆర్. ఎమ్మెల్యే లేడని భయపడకండి, మీకు అండగా నేను, తలసాని శ్రీనివాస్ యాదవ్, అరికెపూడి, కృష్ణారావు ఉంటాం. ఏ అవసరమొచ్చినా మేము అందుబాటులో ఉంటాం" అని కేటీఆర్ హామీ ఇచ్చారు. తప్పుడు ఓటు వేస్తే ఐదేళ్ల పాటు శిక్ష అనుభవించాల్సి వస్తుందని, ఓటు వేసే ముందు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని.. ముఖ్యంగా మహిళా లోకానికి కేటీఆర్ విన్నవించారు. చదువుకున్న యువత రాజకీయాల్లోకి రావడం శుభపరిణామమని, విజయ్ కుమార్ రెడ్డి వంటి యువకులు పార్టీకి ఆస్తి అని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్ యాదవ్, జగదీష్ రెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు , నేతలు పాల్గొన్నారు.

# అక్రెడిటేషన్ వివాదానికి చెక్...
# పాత జీ.ఓల అమలుకు ప్రభుత్వం హామీ

- కేబుల్ చానల్ జర్నలిస్టుల సమస్యలపై మంత్రితో భేటీ
- పాత నిబంధనల ప్రకారమే కార్డులు జారీ చేస్తామని స్పష్టీకరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 12 (సిటీటైమ్స్):
రాష్ట్రంలో జర్నలిస్టుల అక్రెడిటేషన్ కార్డుల జారీపై నెలకొన్న అనిశ్చితికి ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పాత జీ.ఓల ప్రకారమే అక్రెడిటేషన్లు జారీ చేస్తామని వెల్లడించడంతో పత్రికా వర్గాల్లో నెలకొన్న సందేహాలకు తెరపడింది. ఇటీవల అక్రెడిటేషన్ల జారీ విషయంలో పలు వర్గాల జర్నలిస్టులు అన్యాయం జరుగుతోందనే ఆందోళనలు వ్యక్తం చేయడంతో ఈ అంశం ప్రాధాన్యం సంతరించుకుంది. గురువారం సచివాలయంలో టీయూడబ్ల్యూజే నేతలు, కేబుల్ చానెల్స్ జర్నలిస్టుల జేఏసీ ప్రతినిధులు మంత్రిని కలిసి జీ.ఓ 252, జీ.ఓ 103 అమలులో తలెత్తిన సమస్యలను వివరించారు. కేబుల్ చానల్ జర్నలిస్టులకు అక్రెడిటేషన్లు జారీ విషయంలో స్పష్టమైన విధానం అవసరమని వారు కోరారు. వారి వినతిని పరిశీలించిన మంత్రి స్పందిస్తూ, ఇప్పటివరకు అమల్లో ఉన్న పాత జీ.ఓల ప్రకారమే అక్రెడిటేషన్లు జారీ చేస్తామని స్పష్టం చేశారు. జర్నలిస్టులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. పత్రికా రంగం ప్రజాస్వామ్యంలో కీలక పాత్ర పోషిస్తుందని, జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తుందని తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో టీయూడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతీ సాగర్, తెంజు ప్రధాన కార్యదర్శి ఎ. రమణ కుమార్, సిటీ కేబుల్ ఎం.డి. శివరామకృష్ణ, ఎంఎస్ఓ సంఘం నాయకులు వంగా శ్రీనివాస్ రెడ్డి, కేబుల్ చానెల్స్ జేఏసీ నాయకులు కడకంచి వెంకటేష్, హెచ్.వి. చలపతి, దేవేందర్, అరవింద్, బ్రహ్మం, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇయ్యాల్నే కౌంటింగ్

- కౌంటింగ్ కేంద్రాల్లో పటిష్ట బందోబస్తు
- మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ తీసుకెళ్లరాదు
- స్ట్రాంగ్ రూమ్‌ల వెలుపల వెబ్‌కాస్టింగ్

హైదరాబాద్, సిటీ టైమ్స్



రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధమైంది. శుక్రవారం ఉదయం 8 గంటలకు నిర్దేశిత కేంద్రాల్లో లెక్కింపు ప్రక్రియ ప్రారంభం కానుంది. ఇందుకోసం ఎన్నికల సంఘం పకడ్బందీ ఏర్పాట్లు సిద్ధం చేసింది.కౌంటింగ్ కోసం అవసరమైన సూపర్ వైజర్లు, అసిస్టెంట్లను నియమించారు. శాంతిభద్రతల పరిరక్షణకు కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు... కేంద్రాల వద్ద బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 163 (నిషేధాజ్ఞలు) అమలు చేస్తారు.కౌంటింగ్ హాల్ లోపలికి కేవలం సూపర్ వైజర్లు, అసిస్టెంట్లు, అభ్యర్థులు, వారి ఎలక్షన్ ఏజెంట్లు, కౌంటింగ్ ఏజెంట్లకు మాత్రమే అనుమతి ఉంటుంది. వీరందరూ తప్పనిసరిగా జారీ చేసిన పాసులు కలిగి ఉండాలి. మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను లోపలికి అనుమతించరు. స్ట్రాంగ్ రూమ్‌ల వెలుపల వెబ్‌కాస్టింగ్ ఏర్పాట్లు చేశారు.

**కౌంటింగ్ ప్రాసెస్ ఇలా...**

మొదట పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు చేపడతారు. ఆ తర్వాత సాధారణ బ్యాలెట్ పత్రాలను తీసుకుంటారు. ఒక వార్డులోని అన్ని బ్యాలెట్ పెట్టెలను ఒక్కొక్కటిగా లెక్కింపు టేబుల్ వద్దకు తీసుకువస్తారు.

పోలింగ్ స్టేషన్ బ్యాలెట్ పత్రాలను 25 సెట్లలో బండిల్ చేస్తారు. మిగిలిపోయిన బ్యాలెట్లు 25 కంటే తక్కువగా ఉంటే... వాటిని ప్రత్యేక బండిల్‌గా తయారు చేసి కౌంట్‌తో లేబుల్ చేస్తారు.

పోలింగ్ స్టేషన్ల వివరాలు నమోదు చేసిన తర్వాత... వార్డులోని అన్ని బ్యాలెట్ కట్టలను ఒక పెద్ద డ్రమ్ములో వేసి బాగా కలుపుతారు. దీనివల్ల ఏ పోలింగ్ స్టేషన్‌లో ఎవరికి ఎన్ని ఓట్లు పడ్డాయో తెలియకుండా గోప్యత పాటించవచ్చు.

అసంపూర్తిగా ఉన్న కట్టలను సాధ్యమైనంత వరకు కలిపి పూర్తి కట్టలుగా మారుస్తారు. మిగిలిన చిల్లర ఓట్లను విడిగా ఉంచి లెక్క రాస్తారు. ఈ ప్రక్రియను ప్రతి వార్డుకూ ఇదే రీతిలో అనుసరిస్తారు.

బ్యాలెట్లను బాగా కలిపిన తర్వాత లెక్కింపు మొదలవుతుంది. ప్రతి రౌండ్‌లో డ్రమ్ము నుంచి 1000 ఓట్లను (40 కట్టలు ) తీసి కౌంటింగ్ టేబుళ్లకు పంపిస్తారు. అక్కడ అభ్యర్థులు, నోటా, సందేహాస్పద ఓట్ల కోసం వేర్వేరు గదులున్న చెక్క ట్రేలను ఉపయోగిస్తారు.

ప్రతి ఓటును ఏజెంట్లకు చూపిస్తూ దాని చెల్లుబాటును నిర్ధారిస్తారు. సంబంధిత అభ్యర్థి ట్రేలో వేస్తారు.

అభ్యర్థుల వారీగా వచ్చిన చెల్లుబాటయ్యే ఓట్లను 100 చొప్పున కట్టలుగా కడతారు. అలాగే నోటా, సందేహాస్పద ఓట్లను కూడా 100 చొప్పున బండిల్ చేస్తారు. వందకు తక్కువగా ఉన్న ఓట్లను విడిగా ఉంచి ఆ సంఖ్యను స్లిప్ పై రాస్తారు. సందేహాస్పద ఓట్లపై రిటర్నింగ్ అధికారి తుది నిర్ణయం తీసుకుంటారు.

రౌండ్ వారీగా అభ్యర్థుల ఓట్లు మరియు తిరస్కరించబడిన ఓట్లను తుది ఫలిత పత్రంలో నమోదు చేస్తారు. ప్రతి రౌండ్ తర్వాత ఏజెంట్ల సంతకాలను తీసుకుంటారు. ఫలితాలు ప్రకటించబడతాయి.

లెక్కింపు, ధృవీకరణ పూర్తయిన తర్వాత ఫలితాలు ప్రకటించబడతాయి. గెలిచినవారికి సర్టిఫికెట్లు జారీ చేయబడతాయి. రిటర్నింగ్ అధికారి వీటిని అందజేస్తారు.

ఫిబ్రవరి 11వ తేదీన మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. అక్కడక్కడా చిన్న చిన్న ఘర్షణలు తప్పా.. ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని ఎన్నికల సంఘం ప్రకటించింది.

తుది పోలింగ్ శాతం 73.01గా ఎన్నికల సంఘం అంచనా వేసింది. మొదట 116 మునిసిపాలిటీలు, ఏడు మునిసిపల్ కార్పొరేషన్లలో పోలింగ్ మందకొడిగా ప్రారంభమైంది. 2,996 వార్డులలో ఎన్నికలు జరిగాయి. మధ్యాహ్నం 3 గంటల వరకు మొత్తం పోలింగ్ శాతం 62.55 శాతంగా ఉంది. 3.26 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

7 కార్పొరేషన్లలో 66.05 శాతం, 116 మున్సిపాలిటీల్లో 75.88 శాతం ఓటింగ్ నమోదైంది. చౌటుప్పల్ మున్సిపాలిటీలో 91.91 శాతం అత్యధికంగా నమోదవ్వగా.. అత్యల్పంగా నందికొండలో 59.68 శాతం ఓట్లు పోలయ్యాయి. ఇక కార్పొరేషన్లలో అత్యధికంగా నల్గొండలో 77.36 శాతం, అత్యల్పంగా నిజామాబాద్‌లో 59.12 శాతం ఓట్లు పడ్డాయి. 72.63 శాతం పురుష ఓటర్లు, 73.39 శాతం మహిళా ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై ఉత్కంఠ నెలకొంది. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ మధ్య పోటీ నెలకొంది. ప్రతి వార్డును కూడా సవాల్ గా తీసుకోగా... మెజార్టీ స్థానాలు గెలిచిన పార్టీలు ఆయా మున్సిపాలిటీ లేదా కార్పొరేషన్ లో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ పీఠాలను కైవసం చేసుకుంటాయి.

# కొత్త సర్పంచ్‌లకు కేంద్రం మరో గుడ్‌న్యూస్

## ఎన్నికల నిర్వహణ ఆలస్యం కావడంతో ఇన్నేండ్లు పెండింగ్

హైదరాబాద్, సిటీ టైమ్స్

దాదాపు 2 ఏళ్ల పాటు తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికల ఆలస్యం కావడంతో.. కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు ఆగిపోయాయి. పంచాయతీ ఎన్నికలు పూర్తి చేస్తేనే నిధులు విడుదల చేస్తామని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. 15వ ఆర్థిక సంఘం కింద తెలంగాణ గ్రామ పంచాయతీలకు రావాల్సిన నిధులు రాకపోవడంతో.. పల్లెల్లో తీవ్ర దుర్భర పరిస్థితులు నెలకొన్నాయి. ఎట్టకేలకు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కొన్ని రోజుల క్రితం 3 విడతలుగా రాష్ట్రంలోని 10 వేలకు పైగా గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు నిర్వహించింది. విజయవంతంగా ఎన్నికలు పూర్తి చేసుకుని.. తెలంగాణ గ్రామాల్లో కొత్త పాలక వర్గాలు ఏర్పాటు అయ్యాయి. దీంతో ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న 15వ ఆర్థిక సంఘం నిధులు విడతల వారీగా విడుదల అవుతున్నాయి. ఇందులో భాగంగానే తొలి విడత కింద ఇటీవల తెలంగాణ పంచాయతీలకు రూ.259.36 కోట్లను మోదీ సర్కార్ విడుదల చేసింది. తాజాగా రెండో విడత నిధులను కూడా రిలీజ్ చేసింది. రెండోర విడతలో భాగంగా రూ.387 కోట్లని అందించింది. దీంతో రెండు విడతల్లో కలిపి మొత్తంగా రూ. 646.36 కోట్ల నిధులు విడుదల అయ్యాయి. అయితే 15వ ఆర్థిక సంఘం కింద తెలంగాణకు కేంద్రం నుంచి సుమారు రూ. 3 వేల కోట్ల నిధులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రభుత్వం పూర్తి చేయగా.. కేంద్రం కోరిన సమాచారాన్ని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ఇచ్చింది. ఆ సమాచారం ఆధారంగా కేంద్రం దశల వారీగా నిధులు విడుదల చేసింది. రెండు విడతలు విడుదల అయినప్పటికీ.. ఇంకా కేంద్రం నుంచ తెలంగాణ గ్రామాలకు ఇంకా దాదాపు రూ. 2,400 కోట్ల నిధులు రావాల్సి ఉంది. తెలంగాణలోని గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేసేందుకు.. పెండింగ్‌లో ఉన్న 15వ ఆర్థిక సంఘం నిధులను తక్షణమే విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క కోరారు.



# మామూనూరు ఎయిర్‌పోర్టు వర్క్స్ స్టార్ట్ చేయండి

- ఓఎల్ఎస్ సర్వే, ఫీజుబిలిటీ స్టడీని పాల్వంచలో నిర్వహించాలని విజ్ఞప్తి
- అంతర్గాం విమానాశ్రయ నిర్మాణానికి.. ప్రత్యామ్నాయ స్థలం గుర్తించామని వెల్లడి
- రాజ్‌నాథ్‌సింగ్‌తోనూ భేటీ
- గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ శంకుస్థాపన కార్యక్రమానికి రండి

న్యూఢిల్లీ, సిటీ టైమ్స్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి .. ఢిల్లీ పర్యటన బిజీ బిజీగా సాగుతోంది. ఈ క్రమంలోనే పలువురు కేంద్రమంత్రులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమై చర్చిస్తున్నారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌లను కలిశారు. ఈ నేపథ్యంలోనే కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడుతో సమావేశం అయ్యారు. తెలంగాణలోని ఎయిర్‌పోర్టుల నిర్మాణ పనులకు సంబంధించి పలు విజ్ఞప్తులు చేశారు. త్వరలోనే తెలంగాణ అసెంబ్లీలో రేవంత్ రెడ్డి సర్కార్ బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో.. ప్రస్తుత ఢిల్లీ టూర్‌లో రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టుల గురించి.. కేంద్రమంత్రులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది.

కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుతో సమావేశం అయిన రేవంత్ రెడ్డి.. వరంగల్‌లోని మామూనూరు ఎయిర్‌పోర్టు కోసం భూ సేకరణ ప్రక్రియ పూర్తి అయిందని.. విమానాశ్రయ నిర్మాణానికి అవసరమైన పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అదే సమయంలో కొత్తగూడెం ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి పాల్వంచలో స్థలం గుర్తించినట్లు వివరించారు. ఓఎల్ఎస్ సర్వే, ఫీజుబిలిటీ స్టడీని పాల్వంచలో నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.మరోవైపు.. పెద్దపల్లి జిల్లాలోని అంతర్గాం విమానాశ్రయ నిర్మాణానికి.. ప్రత్యామ్నాయ స్థలం గుర్తించామని.. ఈ నేపథ్యంలోనే వెంటనే దానికి అనుమతులు మంజూరు చేయాలని రామ్మోహన్ నాయుడుకు సీఎం రేవంత్ రెడ్డి వినతిపత్రం అందించారు. ఇక ఆదిలాబాద్ విమానాశ్రయ నిర్మాణానికి సంబంధించి అదనంగా మరో 249.82 ఎకరాల భూమిని సిద్ధం చేసినట్లు వెల్లడించారు.అంతకుముందు గురువారం ఉదయం ఢిల్లీలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో భేటీ అయిన సీఎం రేవంత్ రెడ్డి.. పలు అంశాలపై చర్చించారు. ఈ నెలాఖరులో గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ శంకుస్థాపన కార్యక్రమానికి రావాలని రాజ్‌నాథ్ సింగ్‌ను రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. ఈసా, మూసీ నదుల సంగమ స్థలంలో నిర్మిస్తున్న ఈ గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు సంబంధించిన విశేషాలను వివరించారు. 1948 ఫిబ్రవరిలో మహాత్మాగాంధీ చితాభస్మాన్ని ఆ ప్రాంతంలోనే నిమజ్జనం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టులో భాగంగా ఈ గాంధీ సరోవర్ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నట్లు కేంద్రమంత్రికి వివరించారు. మరోవైపు.. బాపూ ఘాట్‌ను ప్రపంచ స్థాయి విద్యా, టెక్నాలజీ, ఆధ్యాత్మిక, పర్యావరణాలకు గుర్తుగా రూపొందించనున్నట్లు తెలిపారు. ఆ తర్వాత కేంద్ర రైల్వే, ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సమావేశమైన రేవంత్ రెడ్డి.. తెలంగాణకు రావాల్సిన ప్రాజెక్టులు, కొత్త రైల్వే లైన్లు గురించి వివరించారు. ఢిల్లీలో కేంద్రమంత్రులతో సమావేశం సందర్భంగా తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్‌ను ముఖ్యమంత్రి అందించారు.





# ప్రభుత్వ ఉద్యోగులకు 15 రోజుల్లో కొత్త ఆరోగ్య పథకం

హైదరాబాద్, సిటీ టైమ్స్

ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విశ్రాంత ఉద్యోగులకు కొత్త ఆరోగ్య పథకాన్ని 15 రోజుల్లో ప్రారంభించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. సచివాలయంలో సీఎస్ రామకృష్ణారావు అధ్యక్షతన ఉద్యోగుల హెల్త్‌కేర్ ట్రస్ట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఉద్యోగుల కొత్త ఆరోగ్య పథకంపై చర్చించారు. ఉద్యోగుల మూల వేతనంలో 1.5శాతం ఆరోగ్య పథకానికి చెల్లించేలా నిర్ణయించారు. ఉద్యోగులు చెల్లించిన అంతే మొత్తం ప్రభుత్వం కూడా చెల్లించేలా ట్రస్టు నిర్ణయించింది. కొత్త హెల్త్ స్కీమ్‌కు ఉద్యోగులు ఏటా రూ.528 కోట్లు, ప్రభుత్వం కూడా తన వాటాగా రూ.528 కోట్లు చెల్లించాల్సి ఉంటుందని ఈహెచ్ఎస్ ట్రస్టు అంచనా వేసింది.

నూతన ఈహెచ్ఎస్ వివరాలను వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా.. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. రాష్ట్రంలో లక్షా 44 వేల మంది ఉద్యోగులు, పెన్షనర్లతో పాటు.. వారి డిపెండెంట్లు 12.84 లక్షల మంది ఉన్నారని తెలిపారు. ఎంప్లాయిస్ హెల్త్ కేర్ ట్రస్ట్ లో ఉద్యోగ సంఘాల నుంచి ఆరుగురు ప్రతినిధులు, పెన్షనర్ల నుంచి ఇద్దరు సభ్యులు ఉంటారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల నుంచి ఒకరిని ట్రస్టు సీఈవోగా నియమిస్తారు. త్వరలో మార్గదర్శకాలు రూపొందించడంతో పాటు... భవిష్యత్తులో అవసరమైన మార్పులు, చేర్పులు చేయనున్నట్లు సీఎస్ తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలు, మోడల్ స్కూల్స్, గురుకులాల సిబ్బందికి కూడా ఈహెచ్ఎస్ వర్తింపజేయాలని ఉద్యోగ సంఘాలు కోరగా.. పథకం ప్రారంభమైన తర్వాత ట్రస్టులో తీర్మానం చేయవచ్చని సూచించారు. పక్క రాష్ట్రాల్లో అత్యవసరంగా చికిత్స పొందినప్పుడు EHS వర్తింపజేసే విషయం కూడా పరిశీలిస్తామన్నారు.

# విద్యార్థులు సోషల్ మీడియాను దుర్వినియోగం చేయరాదు





- టిఆర్ఎస్ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద సూచన
- ట్రపసా ఆధ్వర్యంలో పదవతరగతి విద్యార్థులకు కేరీర్ గైడెన్స్
- మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ మాజీ డైరెక్టర్ బాలలత జీవితపాఠం స్ఫూర్తి

**కుత్బుల్లాపూర్, సిటీటైమ్స్:**

స్ఫూర్తిదాయకమైన వ్యక్తుల జీవితాల కోసం తెలుసుకునేందుకు సోషల్ మీడియాను సద్వినియోగ చేసుకోవాలని విద్యార్థులకు టిఆర్ఎస్ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి వివేకానంద సూచించారు. గురువారం తెలంగాణ రాష్ట్ర గుర్తింపు పొందిన అఫర్డబుల్ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం (ట్రపసా) గ్రేటర్ కుత్బుల్లాపూర్ కమిటీ ఆధ్వర్యంలో ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ సహకారంతో పదవతరగతి విద్యార్థులకు కేరీర్ గైడెన్స్, మోటివేషనల్ తరగతిని గాజులరామారంలోని పద్మావతి గార్డెన్స్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ కేరీర్ గైయిడ్, మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ మాజీ డైరెక్టర్ బాలలత మల్లవరపుతో కలిసి ఎమ్మెల్యే వివేకానంద ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నేటి యువతకు మాజీ ఐఏఎస్ అధికారిణి బాలలత స్ఫూర్తిదాయకమన్నారు. కృషి, పట్టుదలతో తాను రెండు సార్లు సివిల్స్ సాధించడం గొప్పవిషయమని తెలిపారు. సోషల్ మీడియాలో అనవసరమైన వాటికి కేటియించే సమయాన్ని బాలలతా లాంటి గొప్పవ్యక్తులు ఇచ్చే సలహాలు, సూచనలను చూడాలని, వినాలని విద్యార్థులకు సూచించారు.

ఉద్యోగాలను సృష్టించేవారిగా ఎదగాలి బాలలత

యువత ఉద్యోగులు కాకుండా ఉద్యోగాలను సృష్టించే పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని విద్యార్థులను మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ మాజీ డైరెక్టర్, ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ డైరెక్టర్ బాలలత మల్లవరపు కోరారు. తాను చిన్నప్పుడే పోలియోకు గురైన ప్పటికీ తన లక్ష్యం కోసం అహర్నిశలు శ్రమించానని తన జీవితంలో ఎదుర్కొన్న సవాళ్లను విద్యార్థులకు వివరించారు. మనదేశం వందేళ్ళుగా అభివృద్ధి చెందుతున్న దేశంగానే చెప్పుకుంటున్నామని, అభివృద్ధి చెందిన దేశం ఎప్పుడవుతుందని ప్రశ్నించారు. భారతదేశం అభివృద్ధి చెందిన దేశం అని చెప్పుకోవాలంటే అది యువత చేతుల్లోనే ఉందనన్నారు. అందుకోసం యువతను తన వంతుగా సన్నద్ధం చేస్తున్నామని తెలిపారు. ఉన్నత లక్ష్యాలతో యువత ముందుకు పోవాల్సిన అవసరం ఉందన్నారు. పదవతరగతి భవిష్యత్తుకు మొదటి మెట్టుగా భావించి అత్యుత్తమ ఫలితాలను సాధించాలని విద్యార్థను కోరారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మండల విద్యాధికారిణి జమిని కుమారి, మాజీ కార్పోరేటర్ సురేష్ రెడ్డి, ట్రస్మా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కె.రామేశ్వర్‌రెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి బిర్రు ఆంజనేయులు, జిల్లా నాయకులు గడ్డమీది బాలరాజు, శ్రీనివాస్‌రెడ్డి, వీరన్న, శ్యాం, ట్రపసా గ్రేటర్ కుత్బుల్లాపూర్ చైర్మెన్ కోలా వెంకటేశ్ ముదిరాజ్, అధ్యక్షుడు వినోద్ జాదవ్, ప్రధాన కార్యదర్శి జనార్ధన్ దయాకర్, కోశాధికారి శ్రీశైలం, సీనియర్ కరస్పాండెంట్స్ బలరాం యాదవ్, నర్సింహులుగౌడ్, ప్రవీణ్‌రెడ్డి, మధుకుమార్, భూపాల్‌రెడ్డి, ధనిక్ భారత్ విద్యాసంస్థల ప్రతినిధులు అజయ్ విక్రం, గిరిబాబు, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సామాన్య ప్రజల జోలికి వస్తే ఖబర్దార్

- సర్వే నెంబర్ 348/1 ప్రభుత్వ భూముల ఆక్రమణలు
- కబ్జాదారులతో కుమ్మక్కై అధికార ప్రతిపక్ష నాయకుల దాడులు
- ఆక్రమణదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి
- ప్రభుత్వ ఆస్తులను రక్షించేలా చర్యలు చేపట్టాలి
- ఆకుల సతీష్ టీమ్ డిమాండ్



**కుత్బుల్లాపూర్, సిటీటైమ్స్:**

జగద్గిరిగుట్ట సర్వే నెంబర్ 348/1లో ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించి డబ్బాలు ఏర్పాటు చేయడం, సంఘాల పేరుతో ఆక్రమణలు చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ టీమ్ డిమాండ్ చేశారు. గురువారం ఎమ్మార్వోని కలిసిన ఆకుల సతీష్ టీమ్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించుకుని కొంతమంది ప్రైవేటు వ్యక్తులు చందాలు వసూలు చేస్తూ నిర్మాణాలు చేపడుతున్నారని మా దృష్టికి వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత అధికార యంత్రాంగం తక్షణమే స్పందించి ప్రభుత్వ భూములపై జరుగుతున్న అన్ని అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని, ఆక్రమణదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి ప్రభుత్వ ఆస్తులను రక్షించే చర్యలు చేపట్టాలని కోరారు. ఈ ప్రభుత్వ భూముల ఆక్రమణలపై ఫిర్యాదు చేసిన స్థానికులపై అధికారప్రతిపక్ష నాయకులు కబ్జాదారులతో కుమ్మక్కై దాడులకు ప్రయత్నిస్తే, అలాంటి వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. సామాన్య ప్రజల జోలికి వస్తే ఖబర్దార్ అని, బాధితులు కబ్జాదారుల దాడులు, బెదిరింపులకు భయపడాల్సిన అవసరం లేదని, వారికి అండగా నిలబడతామని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములను రక్షించడం ప్రతి పౌరుడి బాధ్యతని, ప్రజా ఆస్తుల పరిరక్షణలో ఎవరైనా అడ్డంకులు సృష్టిస్తే సహించబోమని ఆకుల సతీష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జయశంకర్, మధు, పాండు, అరుణ్ రావు పాల్గొన్నారు.

# పట్టణ పరిపాలనకు కొత్త దిశ... సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తొలి అడుగు

- పరిశుభ్రత, మౌలిక వసతుల బలోపేతంపై ప్రధాన కార్యదర్శి సమీక్ష
- సేవల నాణ్యత పెంపు, వేగవంతమైన పనులపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు





**సైబరాబాద్, ఫిబ్రవరి 12 (సిటీటైమ్స్):**

వేగంగా విస్తరిస్తున్న ఐటీ కారిడార్, పెరుగుతున్న జనాభా, ఆధునిక పట్టణ అవసరాల నేపథ్యంలో సైబరాబాద్ ప్రాంతానికి ప్రత్యేక పరిపాలన అవసరం పెరుగుతున్న సమయంలో ఏర్పాటైన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కార్యకలాపాలు వేగం అందుకుంటున్నాయి. నగర అభివృద్ధిని సమన్వయంతో ముందుకు తీసుకెళ్లడం, పౌర సేవలను మెరుగుపరచడం, మౌలిక వసతుల విస్తరణకు స్పష్టమైన ప్రణాళికలతో ముందుకు సాగాలనే దిశగా తొలి స్టాండింగ్ కమిటీ సమావేశం కీలకంగా మారింది. గురువారం మాదాపూర్ నాక్ భవనంలోని కమిషనర్ కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు పరిశుభ్రత, ఇంజినీరింగ్ పనులు, పౌర సేవల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. నగర విస్తరణకు అనుగుణంగా రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి సేవలను సమర్థవంతంగా అందించేందుకు చర్యలు తీసుకోవాలని, ప్రజలకు అందే సేవల నాణ్యతను పెంచడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో ముందస్తు ప్రణాళికలతో మౌలిక వసతులను బలోపేతం చేయాలని, విభాగాల మధ్య సమన్వయాన్ని పెంచి పనులు ఆలస్యం కాకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. సమావేశంలో మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మరియు సీఎంసీ ప్రత్యేకాధికారి జయేష్ రంజన్, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి. సృజన, హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు మేనేజింగ్ డైరెక్టర్ కె. అశోక్ రెడ్డి, విభాగాధిపతులు పాల్గొన్నారు. వేగంగా మారుతున్న పట్టణ అవసరాలకు అనుగుణంగా సమగ్ర ప్రణాళికలతో ముందుకు సాగితే సైబరాబాద్ ప్రాంతాన్ని ఆధునిక పట్టణంగా తీర్చిదిద్దే అవకాశాలు ఉన్నాయని అధికారులు అభిప్రాయపడ్డారు.



# జన్మదిన సందర్భంగా కేటీఆర్‌ను కలిసిన గుర్ల తిరుమలేష్

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 12 (సిటీటైమ్స్) :**

జన్మదిన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను గుర్ల తిరుమలేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీకి యువతే భవిష్యత్తు శక్తి అని, రానున్న రోజుల్లో యువ నాయకులకు మరిన్ని అవకాశాలు ఉంటాయని కేటీఆర్ పేర్కొన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, వాలా హరీష్‌రావు, మల్లారెడ్డి, సంగారెడ్డి శ్రీనివాస్ గౌడ్, యాదగిరి సాగర్, సోమేశ్వర్ రెడ్డి, ప్రసాద్ బాబు, మల్లేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



- పేదలకు అండగా సిఎంఆర్ఎఫ్ ఆర్థిక భరోసా
- పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 12 (సిటీటైమ్స్) :**

ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతిగా నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నారని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసానిస్తుందని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ తెలిపారు. గురువారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీ కి చెందిన దనుషకి మంజూరైన రూ.1.50లక్షల ఎల్వోసి పత్రాన్ని బాధిత కుటుంబానికి పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం వంటిది అన్నారు. వైద్య చికిత్స కి సహకారం అందించిన ఆరెకపూడి గాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్, యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# చెరువుల సుందరీకరణ, పార్క్ ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలి

- పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ
- సైబరాబాద్ కార్పొరేషన్ తొలి కమిషనర్ గా జి సృజన బాధ్యతలు
- శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన పిఎసి చైర్మన్ గాంధీ

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 12 (సిటీటైమ్స్) :**

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెరువుల సుందరీకరణ, పార్కుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ గురువారం నూతనంగా ఏర్పాటైన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తొలి కమిషనర్‌గా జి సృజన బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి కోరారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో నెలకొన్న పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై చర్చించారు. పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని, అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేయాలని, శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన నూతన కమిషనర్ చర్యలు చేపడతామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, దొడ్ల వెంకటేష్ గౌడ్, ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, భాస్కర్, కృష్ణ రెడ్డిలు పాల్గొన్నారు.



సిటీటైమ్స్
www.citytimesnews.com
GENERAL NEWS
epaper.citytimesdaily.com

## హోమ్ గార్డులపై అవమానకర వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

- హోమ్ గార్డుల గౌరవం దెబ్బతీస్తే ఊరుకోం... సంఘాల హెచ్చరిక
- సంగారెడ్డిలో పోలింగ్ కేంద్రం వద్ద ఉద్రిక్తత తర్వాత వివాదం
- అనుచిత వ్యాఖ్యలపై రాష్ట్ర హోమ్ గార్డుల సంఘాల తీవ్ర ఆగ్రహం
- తక్షణమే క్షమాపణలు చెప్పాలని డిమాండ్... లేకపోతే ఆందోళనలు చేస్తామని హెచ్చరిక

హైదరాబాద్, ఫిబ్రవరి 12 (సిటీటైమ్స్):



రాష్ట్రంలో శాంతిభద్రతల నిర్వహణలో పోలీసు శాఖకు భుజాన భుజం కలిపి పనిచేస్తున్న హోమ్ గార్డుల గౌరవాన్ని దెబ్బతీసేలా వ్యాఖ్యలు జరిగాయనే అంశం మరోసారి చర్చనీయాంశమైంది. ఎన్నికల విధులు, ట్రాఫిక్ నియంత్రణ, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు సేవలందించే హోమ్ గార్డులపై అవమానకర వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండించదగ్గ విషయమని రాష్ట్ర హోమ్ గార్డుల సంఘాల నాయకులు అన్నారు. ఇటీవల సంగారెడ్డి మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ సీనియర్ నేత తురుపు జగ్గారెడ్డి వార్డు 34 పోలింగ్ కేంద్రం వద్ద జరిగిన ఉద్రిక్త ఘటనలో పోలీసు ఇన్‌స్పెక్టర్ శివకుమార్‌తో పాటు విధుల్లో ఉన్న హోమ్ గార్డ్ సిబ్బందిపై అనుచిత పదజాలం ఉపయోగించినట్లు వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. పోలింగ్ ప్రక్రియలో జరిగిన వివాదంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేసినట్లు సమాచారం. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జోక్యం చేసుకుని నియంత్రించినట్లు తెలిసింది. ఈ ఘటనపై రాష్ట్ర హోమ్ గార్డుల సంఘం ఉపాధ్యక్షుడు అశోక్ కుమార్ స్పందిస్తూ, సమాజ భద్రత కోసం ప్రమాదాలను లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్న సిబ్బందిపై అవమానకరంగా మాట్లాడటం అమానవీయమని ఖండించారు. ప్రజా సేవలో ఉన్న సిబ్బందిని అవమానించడం తగదని, వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టే విషయాన్ని పరిశీలిస్తామని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రం వద్ద జరిగిన ఘటనతో హోమ్ గార్డుల సేవలు, వారి పాత్రపై మళ్లీ చర్చ ప్రారంభమైంది. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలు కాపాడటంలో, ప్రజాస్వామ్య ప్రక్రియను సజావుగా నిర్వహించడంలో హోమ్ గార్డులు కీలక బాధ్యతలు నిర్వర్తిస్తారని పలువురు పేర్కొన్నారు. ప్రజా సేవలో ఉన్న సిబ్బందిపై వ్యాఖ్యలు చేసేటప్పుడు ప్రజాప్రతినిధులు మరింత బాధ్యతతో వ్యవహరించాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ ఘటనపై తదుపరి పరిణామాలపై హోమ్ గార్డుల సంఘాలు వేచి చూస్తున్నట్లు సమాచారం.

## గుర్తు తెలియని యువకుడి మృతదేహం లభ్యం



**దుర్గం చెరువు వద్ద నిర్మానుష్య ప్రాంతంలో కుళ్లిన స్థితిలో శవం**

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 12 (సిటీటైమ్స్) :

మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దుర్గం చెరువు సమీపంలో గుర్తు తెలియని యువకుడి మృతదేహం లభ్యమైన ఘటన కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం ఐలాబ్స్ సమీపంలోని రోడ్డు పక్కన ఒక వ్యక్తి పడి ఉన్నాడని సమాచారం అందడంతో పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించగా, నిర్మానుష్య ప్రాంతంలో కుళ్లిన స్థితిలో ఉన్న మృతదేహాన్ని గుర్తించారు. మృతుని వయస్సు సుమారు 25 నుంచి 30 సంవత్సరాల మధ్య ఉంటుందని పోలీసులు తెలిపారు. పింక్ రంగు టీషర్ట్, నల్ల రంగు జీన్స్ ప్యాంటు, నీలం రంగు లోదుస్తులు ధరించి ఉండగా, తల వెంట్రుకలు కర్లీగా నల్లగా ఉన్నట్లు గుర్తించారు. శవం కుళ్లిపోయిన స్థితిలో ఉండడంతో ముఖం స్పష్టంగా గుర్తుపట్టలేని పరిస్థితి నెలకొంది. చేతులు, కాళ్ల వేళ్ల చర్మం కూడా కుళ్లినట్లు పోలీసులు వెల్లడించారు. మృతుని వివరాలు తెలిసిన వారు మాదాపూర్ పోలీస్ స్టేషన్‌కు లేదా సంబంధిత అధికారుల మొబైల్ నంబర్లకు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

## భద్రాచలంలో 'బాలభీముడు'

### 5.2 కేజీల బరువుతో శిశువు జననం

భద్రాద్రి కొత్తగూడెం, సిటీ టైమ్స్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో ఒక అద్భుతం చోటుచేసుకుంది. సాధారణంగా శిశువులు పుట్టినప్పుడు 2.5 నుండి 3 కేజీల బరువు ఉండటం సహజం. కానీ, ఇక్కడ ఒక మహిళ ఏకంగా 5 కేజీల 200 గ్రాముల బరువున్న 'బాలభీముడికి' జన్మనిచ్చింది. ఇంతటి భారీ బరువున్న శిశువు జన్మించడం స్థానికంగా పెను సంచలనంగా మారింది. వివరాల్లోకి వెళ్తే.. ప్రసవం కోసం సంధ్యారాణి అనే గర్భిణీ భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో చేరారు. పరీక్షించిన వైద్యులు శిశువు బరువు సాధారణం కంటే చాలా ఎక్కువగా ఉందని గుర్తించారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ప్రసవం చేయడం తల్లికి, బిడ్డకు కొంత రిస్క్‌తో కూడుకున్న పని అయినప్పటికీ, వైద్య బృందం ఎంతో చాకచక్యంగా వ్యవహరించింది. వైద్యులు ఎంతో అప్రమత్తంగా ఉండి శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు. 5.2 కేజీల బరువుతో పుట్టిన ఈ మగ శిశువు ప్రస్తుతం ఆరోగ్యంగా ఉన్నాడని వైద్యులు వెల్లడించారు. తల్లి సంధ్యారాణి కూడా క్షేమంగా ఉన్నారని వారు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఇలాంటి అరుదైన కేసులను సమర్థవంతంగా డీల్ చేయడం పట్ల ఆసుపత్రి వర్గాలు , సంధ్యారాణి బంధువులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అత్యంత బరువైన శిశువుకు ఎలాంటి అపాయం కలగకుండా డెలివరీ చేసిన వైద్యులను, సిబ్బందిని ఆసుపత్రి ఉన్నతాధికారులు అభినందించారు. మారుమూల ప్రాంతాల వారికి భద్రాచలం ఏరియా ఆసుపత్రి కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందిస్తోందని ఈ ఘటన మరోసారి నిరూపించింది.

# ఆర్య వైశ్య సంఘానికి అండగా ఉంటాం

- పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ
- ఆర్యవైశ్య సంఘం కమ్యూనిటీ హాల్స్ కోసం రూ.18లక్షలు
- మంజూరు పత్రాలు సంఘం సభ్యులకు అందజేత

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 12 (సిటీటైమ్స్) :



శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తానని, ఆర్య వైశ్య సంఘం సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని, మరిన్ని నిధులు కేటాయించడానికి సిద్ధంగా ఉన్నానని ఏ సమస్య అయినా తన దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కరిస్తానని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ హామీ ఇచ్చారు. గురువారం కొండాపూర్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్, ప్రేమ్ నగర్ కాలనీలలో నూతనంగా నిర్మించబోయే ఆర్యవైశ్య సంఘం కమ్యూనిటీ హాల్ ల నిర్మాణంకు రూ.18లక్షలు (ఎస్డిఎఫ్ నిధులు) మంజూరి కొరకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు పంపిన పత్రాలను సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్య వైశ్య సంఘం సభ్యులకు పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అందజేశారు. నిధులు మంజూరు కాగానే కమ్యూనిటీ హాల్ ల ను త్వరితగతిన నిర్మాణ పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తానని తెలిపారు. చిన్న చిన్న సమావేశాలు, సభలు, శుభకార్యాలు నిర్వహించుకునేందుకు వీలుగా కమ్యూనిటీ హాల్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం సభ్యులు మాట్లాడుతూ పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాం అని, శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న గాంధీ అభినందనీయులని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, పబ్బ మల్లేష్ గుప్తా, న్యూ హఫీజ్ పేట్ అధ్యక్షుడు కందికొండ యాదగిరిగుట్ట జనరల్ సెక్రెటరీ తడుపునూరు రవికుమార్ గుప్తా, కోశాధికారి వి ప్రభు గుప్తా, మాజీ అధ్యక్షుడు గంపఎస్ సత్యనారాయణ గుప్తా, పల్లెల వీరేశం గుప్తా, ఖండే వెంకటేశం, పల్లెల వెంకటేశం, సతీష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు

## ప్రజల విశ్వాసమే బలం... సేవలో

# 24 ఏళ్ల సైబరాబాద్ పోలీసింగ్

- కమ్యూనిటీ పోలీసింగ్, సాంకేతికతతో దేశవ్యాప్తంగా గుర్తింపు
- ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమాలు, అవగాహన డ్రైవులు

సైబరాబాద్, ఫిబ్రవరి 12 (సిటీటైమ్స్):



ఐటీ హబ్‌గా వేగంగా ఎదిగిన భాగ్యనగర పరిసరాల్లో భద్రతా వ్యవస్థను పటిష్ఠంగా నిలబెట్టడంలో కీలక పాత్ర పోషించిన సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ 24 ఏళ్ల సేవా ప్రస్థానాన్ని పూర్తి చేసుకుంది. శాంతి భద్రతల పరిరక్షణతో పాటు సాంకేతికత ఆధారిత ఆధునిక పోలీసింగ్, కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమాలు, ట్రాఫిక్ నిర్వహణ, సైబర్ నేరాల నియంత్రణ వంటి రంగాల్లో ప్రత్యేక గుర్తింపు సాధించిన ఈ కమిషనరేట్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది.

ఈ సందర్భంగా కమిషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రజా సేవకు మరింత అంకితభావంతో పనిచేయాలని సంకల్పం వ్యక్తం చేశారు. సీపీ డాక్టర్ ఎం. రమేష్ మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా ప్రజలతో మరింత మమేకమవుతూ భద్రతా వ్యవస్థను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. బాచుపల్లి పోలీస్ స్టేషన్‌లో విద్యార్థులతో కలిసి కార్యక్రమాలు నిర్వహించగా, రాయదుర్గం పోలీసులు మణికొండ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు. జీడిమెట్ల, మేడ్చల్ ప్రాంతాల్లో ఆసుపత్రులు, ఆశ్రమాలను సందర్శించి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కమిషనరేట్ వ్యాప్తంగా రక్తదాన శిబిరాలు, మొక్కలు నాటడం, కమ్యూనిటీ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మియాపూర్ ట్రాఫిక్ విభాగం ఆధ్వర్యంలో బీహెచ్ఈఎల్ ఫ్లైఓవర్ వద్ద ప్రత్యేక రహదారి భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తున్న వాహనదారులను గుర్తించి గులాబీ పువ్వులు అందజేసి అభినందించారు. బాధ్యతాయుత డ్రైవింగ్‌ను ప్రోత్సహించడం ద్వారా ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యమని అధికారులు తెలిపారు. ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నార్సింగి సైకిల్ ట్రాక్‌పై యువతతో కలిసి పోలీసులు సైక్లింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండడం, మత్తు పదార్థాలకు దూరంగా ఉండడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కూకట్‌పల్లి పరిధిలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి పోలీసింగ్ చరిత్ర, ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. గత 24 ఏళ్ల పోలీసింగ్ ప్రయాణంలో ప్రజల విశ్వాసమే ప్రధాన బలంగా నిలిచిందని అధికారులు పేర్కొన్నారు. అదే నిబద్ధతతో భవిష్యత్తులోనూ శాంతిభద్రతల పరిరక్షణ, సాంకేతికత ఆధారిత పోలీసింగ్, కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని తెలిపారు. సేవే ధ్యేయంగా, భద్రతే లక్ష్యంగా పోలీసింగ్ కొనసాగుతుందనే సందేశంతో వేడుకలు ముగిశాయి.






# మొండి కుంటకు రక్షణ కవచం

- రూ.2200 కోట్ల ఆస్తి కాపాడిన హైడ్రా...
- నగరంలో చెరువులు, ప్రభుత్వ భూముల ఆక్రమణలపై కట్టడి
- మాదాపూర్ ఖానామెట్‌లో 11 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం
- వందల షెడ్లు, దుకాణాల కూల్చివేతలు
- ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణాల తొలగింపు

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 12 (సిటీటైమ్స్):

నగరంలో చెరువులు, పార్కులు, ప్రభుత్వ భూముల పరిరక్షణపై హైడ్రా చేపడుతున్న చర్యలు వరుసగా సత్ఫలితాలు ఇస్తున్నాయని, ఇటీవలి కాలంలో పలు ప్రాంతాల్లో ఆక్రమణలను తొలగిస్తూ ప్రభుత్వ ఆస్తులను కాపాడుతున్న హైడ్రా పనితీరుపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. అందులో భాగంగా మాదాపూర్ పరిధిలో భారీ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆపరేషన్ నిర్వహించి మరో కీలక భూమిని స్వాధీనం చేసుకుంది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం ఖానామెట్ గ్రామ పరిధిలోని మొండికుంట చెరువు పరిసరాల్లో అక్రమంగా ఆక్రమించిన 11 ఎకరాల ప్రభుత్వ భూమిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ భూమి విలువ సుమారు రూ.2200 కోట్లకు పైగా ఉంటుందని అంచనా.

**ఆక్రమణలపై దర్యాప్తు... కూల్చివేతల చర్యలు**

మొండికుంట చెరువు ఆనుకుని ఉన్న సర్వే నంబర్లు 53, 55లో ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని స్థానికులు హైడ్రా ప్రజావాణి ద్వారా ఫిర్యాదు చేయడంతో అధికారులు రంగంలోకి దిగారు. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు రెవెన్యూ, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి క్షేత్రస్థాయి పరిశీలనలు చేపట్టారు. జనవరి 31న నిర్వహించిన విచారణలో ఆక్రమణల విషయం నిర్ధారించగా, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ శాటిలైట్ చిత్రాల ఆధారాలు కూడా పరిశీలించారు. బాధ్యులకు ముందస్తు సమాచారం ఇచ్చి గడువు ముగిసిన అనంతరం గురువారం భారీ పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేతలు చేపట్టారు. వందలాది తాత్కాలిక షెడ్లు, మెకానిక్ షాపులు, ఐరన్‌స్టీల్ దుకాణాలు సహా 30కి పైగా వాణిజ్య నిర్మాణాలను తొలగించారు. చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఆలయ ప్రహరీ గోడను సాకుగా చూపించి పరిసర భూమిని ఆక్రమించినట్లు అధికారులు గుర్తించారు.

**చెరువుకు రక్షణ... భూమికి ఫెన్సింగ్**

ఆక్రమణలను తొలగించిన అనంతరం మొండికుంట చెరువుతో పాటు పక్కనే ఉన్న ప్రభుత్వ భూమికి ఫెన్సింగ్ ఏర్పాటు చేసి రక్షణ చర్యలు చేపట్టారు. ఈ చర్యలతో చెరువు ఎఫ్‌టీఎల్ ప్రాంతం పూర్తిగా ఖాళీ కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. స్వాధీనం చేసుకున్న భూమిలో పార్కులు, ప్రజలకు ఉపయోగపడే సదుపాయాలు అభివృద్ధి చేయాలని, చెరువును సుందరీకరించాలని స్థానికులు అధికారులను కోరారు.

నగర విస్తరణ వేగంగా సాగుతున్న నేపథ్యంలో చెరువులు, ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురి కాకుండా నిరంతర తనిఖీలు, కఠిన చర్యలు కొనసాగిస్తామని అధికారులు స్పష్టం చేశారు. ఆక్రమణలపై వేగంగా స్పందిస్తూ ప్రభుత్వ ఆస్తులను కాపాడుతున్న హైడ్రా చర్యలు నగరవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.









## కౌంటింగ్ కేంద్రాల వద్ద ఓట్ల లెక్కింపుకు

# కట్టుదిట్టమైన బారి భద్రత

- జిల్లా ఎస్పీ:సునిత రెడ్డి, ఐపీఎస్.
- విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులకు అనుమతి లేదు
- అధికారులు నిర్దేశించే తేదీల్లోనే విజయోత్సవాలకు అనుమతి
- 5,మున్సిపాలిటీల కౌంటింగ్ కేంద్రాల వద్ద 850 మంది పోలీసులతో కట్టుదిట్టమైన భారీ భద్రత
కౌంటింగ్ కేంద్రాల వెలుపల 163 BNS (144 సెక్షన్) అమలు

**వనపర్తి ఫిబ్రవరి 12 (సిటీ టైమ్స్)**



వనపర్తి జిల్లా పరిధిలోని వనపర్తి, కొత్తకోట, ఆత్మకూర్, అమరచింత, పెబ్బేరు, మున్సిపాలిటిల లో కౌంటింగ్ కేంద్రాల వద్ద 850 మంది పోలీసుఅధికారులు, సిబ్బందితో కట్టుదిట్టమైన మూడంచల భారీ భద్రత ఏర్పాటు చేశామని ఎస్పీ సునీత రెడ్డి ఐపీఎస్ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం ఎటువంటి విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించేందుకు అనుమతి లేదని, సంబంధిత అధికారులు నిర్దేశించే తేదీల్లో మాత్రమే విజయోత్సవాలు జరుపుకోవాలి లెక్కింపు కేంద్రాల వద్ద శాంతిభద్రతలు కాపాడేందుకు మరియు ఎలాంటి అసాంఘిక చర్యలు చోటుచేసుకోకుండా చూసేందుకు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు, కౌంటింగ్ కేంద్రాల వెలుపల 163 BNS (144 సెక్షన్) అమలులో ఉంటుందని. లెక్కింపు కేంద్రాల పరిసరాల్లో భద్రత కోసం ప్రత్యేక బందోబస్తు, క్యూ.ఆర్.టి టీంలు, డాగ్ స్క్వాడ్ టీమ్స్, బాంబు డిస్పోసల్ టీమ్స్, స్ట్రైకింగ్ ఫోర్సులు సిద్ధంగా ఉంచామని. ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ఎస్పీ గారు ప్రజలకు, అభ్యర్థులకు, గెలిచిన వారిని ఉద్దేశించి ముఖ్య సూచనలు జారీ చేశారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పనిసరిగా పాటించాలి. ఫలితాల అనంతరం విజయోత్సవ ర్యాలీలు, బైక్ ర్యాలీలు, డీజేలు, టపాకాయలు కాల్చటం, ఊరేగింపులకు ఎలాంటి అనుమతి లేదు.శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలు పూర్తిగా నిషేధం. జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసిందని, గొడవలు అల్లర్లు సృష్టించే వారిని, నిబంధనలకు విరుద్ధంగా విజయోత్సవ ర్యాలీలు నిర్వహించే వారిపై రిమాండ్ లోకి తీసుకోవలసి ఉంటుందని తెలిపారు. ర్యాలీలు లేదా ఊరేగింపులు నిర్వహించుట కొరకు సంబంధిత అధికారుల ఉత్తర్వుల మేరకు వారు నిర్దేశించిన తేదీల్లో మాత్రమే జరుపుకోవాలి. ఎవరైనా నియమావళిని ఉల్లంఘిస్తే, లేదా శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తే, వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు చట్టాన్ని గౌరవించి, శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని, అలాగే, ప్రజలందరూ శాంతి, సామరస్య వాతావరణాన్ని కాపాడాలని, ఫలితాలను పరస్పర గౌరవంతో స్వీకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# సమ్మెతో స్తంభించిన చర్లపల్లి

- సీఐటీయూ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి
- జి.శ్రీనివాసులు
- పారిశ్రామికవాడలో పనులు నిలిపివేత
- కేంద్ర కార్మిక చట్టాలపై సంఘాల తీవ్ర ఆగ్రహం

**చర్లపల్లి ఫిబ్రవరి 12,(సిటీ టైమ్స్):**

దేశవ్యాప్త సమ్మె లో భాగంగా చర్లపల్లి పారిశ్రామికవాడలో కార్మికుల నిరసన ర్యాలీలు కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు గురువారం నిర్వహించిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు చర్లపల్లి పారిశ్రామికవాడలో విస్తృత స్పందన లభించింది. వివిధ పరిశ్రమల కార్మికులు, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, స్కీం వర్కర్లు పెద్దఎత్తున పాల్గొని నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. పలుచోట్ల పని నిలిపివేతతో పరిశ్రమల కార్యకలాపాలు ప్రభావితమయ్యాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు, మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జి.శ్రీనివాసులు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్‌లు కార్మిక హక్కులు భంగం కలిగిస్తాయని విమర్శించారు. విద్యుత్ (సవరణ) బిల్లు-2025, వి.బి. జి-రామ్ జి చట్టం, నూతన జాతీయ విత్తన చట్టం, ఇన్సూరెన్స్ రంగంలో 100 శాతం ఎఫ్డీఐ నిర్ణయాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరించకూడదని, కనీస వేతనాన్ని రూ. 26వేలుగా నిర్ణయించాలని కోరారు. స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి హక్కులు కల్పించాలని, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని నాయకులు తెలిపారు. ఎం.వి.యాక్ట్-2019లో ఇబ్బందికర నిబంధనలు సవరించాలని డిమాండ్ చేశారు. 'పోరాడితే పోయేదేమీ లేదు... బానిస సంకెళ్లు తప్ప' అంటూ కార్మికులు నినాదాలు చేశారు. సమ్మె శాంతియుతంగా కొనసాగినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి ఇండస్ట్రియల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు బి.వి.సత్యనారాయణ, సిఐటియు మేడ్చల్ జిల్లా నాయకులు ఎం.శ్రీనివాస్ రావు, కొండల్ రెడ్డి, ఏఐటియుసి నాయకులు శంకర్ రావు, నర్సింహా, ఐఎఫ్ టియు నాయకులు శివబాబు, ఎపిరాక్ ఎంప్లాయీస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాంబాబు, ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్.మణికంఠ, గండూరి ఫుడ్స్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి టి.రవీందర్ రెడ్డి, ఎస్ పిఎం పవర్ టెలికాం ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి టి.నరసింహా, టికిల్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.బాలరాజ్, శివఫ్రా క్రేన్స్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పి.శ్రీనివాస్, ఆశీష్ క్రేన్స్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాస్, హైక్యూబ్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.సంతోష్, 3డి ఫోమ్ కట్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బి.ఆదాం, టికిల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వి.నాగేశ్వరరావు, ఐడీపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్మికులతో పాటు పెద్ద సంఖ్యలో వివిధ పరిశ్రమల కార్మికులు పాల్గొన్నారు.

# క్రీడలతో ప్రపంచ స్థాయి గుర్తింపు...



- ఉన్నత చదువులతో పాటు క్రీడలపై దృష్టి సారించాలి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి...
- గోపాల్ పేట మండలం లో జిల్లాస్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే....

**వనపర్తి బ్యూరో సిటి టైమ్స్ ఫిబ్రవరి 12**

వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి క్రీడలతో ప్రపంచ స్థాయి గుర్తింపును పొందవచ్చునని, మానసికోల్లాసం తో పాటు, దేహదారుఢ్యం సమకూరుతుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు గోపాల్పేట మండల కేంద్రంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి CM క్రికెట్ క్రీడా పోటీలను గురువారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రారంభించారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ రాష్ట్రవ్యాప్తంగా క్రీడలకు ఎంతో ప్రాధాన్యత నిస్తోందని, క్రీడాకారులు ఈ సదా వకాశాన్ని వినియోగించుకుని గొప్ప క్రీడాకారులుగా పేరు తెచ్చుకోవాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు 80 కిలోమీటర్ల వేగంతో పరిగెత్తే జింకను, 60 కిలోమీటర్ల వేగంతో పరిగెత్తే పులి వేటాడి చంపుకుని తింటుందని జింక భయంతో వెనకకు చూస్తూ పరిగెత్తుతుండడంతో పులి సులభంగా జింకను పట్టుకుంటుందని విద్యార్థులు కూడా వారి లక్ష్యాన్ని నిర్ధారించుకొని ప్రత్యర్థులు ఎంత సమర్థులైన మీరు కూడా పులిలా లక్ష్యాన్ని చేరుకోవాలని ఎమ్మెల్యే సూచించారు





# 15న శ్రీ లక్ష్మీనరసింహా స్వామి వారి 32వ అఖండ జ్యోతి రథయాత్ర



- యాత్ర కమిటీ చైర్మన్ సద్ది వెంకట్ రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 12, (సిటీ టైమ్స్):**

శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి వారి 32వ అఖండ జ్యోతి రథయాత్ర ఈ నెల 15వ తేదీన బర్కత్ పుర లోని యాదాద్రి భవన్ నుంచి ప్రారంభమవుతుందని యాత్ర కమిటి చైర్మన్ సద్ది వెంకట్ రెడ్డి, గౌరవ సలహదారులు పడాల శ్రీకాంత్, అధ్యక్షుడు యం.చంద్రశేఖర్, సహాయ కార్యదర్శి బొమ్మల సుదీష్ కుమార్ తెలిపారు. గురువారం బర్కత్ పుర యాదాద్రి భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో అఖండ జ్యోతి రథయాత్ర ప్రచార పోస్టర్ ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15వ తేదీన ఆదివారం బర్కత్ పుర లో రథయాత్ర ప్రారంభమై 18వ తేదీన యాదగిరి గుట్టకు చేరుకుని అఖండ జ్యోతిని ఆలయంలో అందించడం జరుగుతుందని తెలిపారు. 15న రథయాత్ర ప్రారంభమై బర్కత్ పుర, చిక్కడపల్లి, విద్యానగర్, అడిక్మెట్, తార్నాక, హబ్సిగూడ, ఉప్పల్, 16న ఉప్పల్, ఫిర్జాదిగూడ, మేడిపల్లి, నారపల్లి, అన్నోజిగూడ, శివారెడ్డిగూడెం, ఘట్కేసర్, 17న ఘట్కేసర్, కొండమడుగు, బీబీనగర్, గూడూరు, పగిడిపల్లి, భువనగిరి, 18న భువనగిరి, రాయగిరి, వడాయిగూడెం మీదుగా యాదగిరి గుట్టకు రథయాత్ర చేరుకుంటుందన్నారు. రథయాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమానికి కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కొండా సురేఖ, ప్రభుత్వ విఫ్, ఎమ్మెల్యే చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కంభం అనిల్ కుమార్ రెడ్డి, అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ఆలయ అనువంశిక ధర్మకర్త నర్సింహ్మ మూర్తి, ఆలయ ఈవో జె.భవాని శంకర్, నగరిగారి ప్రీతమ్ కుమార్ తదితర ప్రముఖులు హాజరవుతారని తెలిపారు.

ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో యాదాద్రి భవన్ మేనేజర్ రామ కోటేష్, రథసారధి ఎ.గణపతి, ఎ.అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య . పౌష్టికాహారాన్ని అందించడమే లక్ష్యం..



- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి
- గోపాల్ పేట లో మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే....

**వనపర్తి బ్యూరో సిటి టైమ్స్ ఫిబ్రవరి 12**

ప్రభుత్వం పేద విద్యార్థులకు మెరుగైన విద్య నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించడమే లక్ష్యంగా పని చేస్తుందని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.గోపాల్పేట మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వడ్డించే మధ్యాహ్న భోజనాన్ని గురువారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పరిశీలించారు. సన్నబియ్యంతో వండిన అన్నంతో పాటు, పప్పు కూరగాయలను, రాగిజావను ఆయన రుచి చూశారు విద్యార్థులకు తయారుచేసే భోజనం పట్ల అశ్రద్ధ వహించరాదని ఎప్పటికప్పుడు తాజా కూరగాయలతో నాణ్యవంతమైన భోజనాన్ని మెనూ ప్రకారం వట్టించాలని ఆయన అధికారులకు, పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు విద్యార్థులు మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు విద్యాభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో మార్పులను తీసుకువచ్చిందని విద్యా వ్యవస్థను బలోపేతం చేసి తెలంగాణకు బంగారు భవిష్యత్తును అందించేందుకు ముందుకెళుతున్నట్టు ఆయన చెప్పారు కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ ఎన్నికల్లో బీసీ అభ్యర్థుల దూకుడు



- జాతీయ బిసి మహాసభ అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్

**హైదరాబాద్, ఫిబ్రవరి12,(సిటీ టైమ్స్):**

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులు చూపిన ప్రదర్శన రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. రిజర్వేషన్ అమలులో రాజకీయ పార్టీల వైఖరిపై బీసీ సమాజం ఈ ఎన్నికల ద్వారా స్పష్టమైన సందేశం ఇచ్చిందని జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్ అన్నారు. గురువారం కాచిగూడ లో ఆయన మాట్లాడుతూ.. రిజర్వేషన్ వ్యవస్థలో బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించడంలో పార్టీలు విఫలమయ్యాయని విమర్శించారు. ఆ అసంతృప్తి ఈ ఎన్నికల్లో ఓట్ల రూపంలో వ్యక్తమైందని తెలిపారు. ఈ ఎన్నికల్లో మొత్తం 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లు కలిపి 123 నగరపాలక సంస్థలలో 2,996 వార్డులకు పోలింగ్ జరిగింది. పార్టీలకు అతీతంగా అనేక మున్సిపాలిటీల్లో జనరల్ స్థానాల్లో పోటీ చేసిన బీసీలకు ప్రజలు విశేష మద్దతు తెలిపారని రాజేందర్ పటేల్ వెల్లడించారు. 'బీసీ ఓటు బీసీలకే' అనే భావజాలం గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో బలంగా ప్రతిఫలించిందని చెప్పారు. ఇది కేవలం ఎన్నికల ఫలితం మాత్రమే కాదు, బీసీల సామాజిక ఆత్మగౌరవానికి సంకేతమని వ్యాఖ్యానించారు. బీసీల జనాభా ప్రాతిపదికన అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల్లో కనీసం 50 శాతం ప్రాతినిధ్యం కల్పించేలా ప్రభుత్వం, రాజకీయ పార్టీలు స్పష్టమైన విధానం ప్రకటించాలని రాజేందర్ పటేల్ డిమాండ్ చేశారు.

## క్రీడలకు తోడ్పడిన క్రీడా ప్రోత్సాహకుడు రసూల్ బి గుడూషా



**కొత్తకోట సిటీ టైమ్స్ ఫిబ్రవరి 12:**

మదనాపురం మండలం కొన్నూరు గ్రామ యువకులకు క్రీడల్లోప్రోత్సహిస్తూ ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారు. అదేవిధంగా యువకులు క్రీడల్లో రాణించాలనే దురసంకల్పంతో వారికి కావాల్సిన సదుపాయాలను సమకూరుస్తూ క్రీడా మైదానం, క్రికెట్ కిట్లు, వాలీబాల్ కిట్లు, క్రీడలు వీక్షించడానికి ప్రొజెక్టర్ కూడా వితరణ చేయడం జరిగింది. గ్రామంలోని యువకుల పట్ల చూపిస్తున్న ప్రేమ గ్రామాల్లోని ప్రజలు సర్పంచ్ రసూల్ బి గూడూశా కు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొన్నూరు యువజన సంఘం సభ్యులు, బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలకు వ్యాపార జోరు..

- **మహాశివరాత్రి జాతర వేళ కీసరగుట్టలో తాయిబజార్ వేలం హోరాహోరీ..**
- **రూ.4,00,030తో బోడ నరేష్‌కు హక్కు దక్కింపు..**
- **కేవలం రూ.500 తేడాతో ముగిసిన పోటీ..**
- **బ్రహ్మోత్సవాల కోసం భారీ ఏర్పాట్లు, భక్తుల రద్దీకి సిద్ధం..**

**కీసరగుట్ట ఫిబ్రవరి 12, ( సిటీ టైమ్స్ ):**



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కీసరగుట్టలో నిర్వహించనున్న రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల జాతరకు ఏర్పాట్లు ఉత్సాహభరితంగా కొనసాగుతున్నాయి..భక్తజన సందోహంతో కిటకిటలాడే ఈ మహా జాతర సందర్భంగా తాత్కాలిక దుకాణాల కోసం నిర్వహించిన తాయిబజార్ వేలం పోటీ తీరుగా సాగింది..కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎన్. వసంత ఆధ్వర్యంలో ఫిబ్రవరి 13 నుంచి 18 వరకు జరిగే జాతర దృష్ట్యా కీసరగుట్ట వద్ద ఏర్పాటు చేయబడిన దుకాణాల హక్కుల కోసం బహిరంగ వేలం గురువారం నిర్వహించారు..వేలం పాటలో ఇద్దరు వ్యాపారులు పాల్గొనగా పోటీ హోరాహోరీగా జరిగింది.

బోడ నరేష్ రూ.4,00,030తో అత్యధికంగా పాట పాడి తాయిబజార్ హక్కును దక్కించుకున్నారు. డి. రాము రూ.3,99,530తో రెండవ స్థానంలో నిలిచారు. కేవలం రూ.500 తేడాతో ముగిసిన ఈ పోటీ అక్కడి వ్యాపార వర్గాల్లో ఆసక్తిని రేకెత్తించింది.. మహాశివరాత్రి సందర్భంగా లక్షలాది మంది భక్తులు కీసరగుట్టకు తరలివచ్చే అవకాశముండటంతో జాతర ప్రాంగణంలో పారిశుధ్యం, తాగునీరు, రహదారి సదుపాయాలు, భద్రత తదితర ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి..ఘనంగా నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలకు సంబంధించి అన్ని శాఖలు సమన్వయంతో చర్యలు చేపడుతున్నాయి..ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఎన్. వసంతతో పాటు ఘన వ్యర్థాల నిర్వహణ విభాగం డిప్యూటీ కార్యనిర్వాహక ఇంజనీరు టి. సంతోష్ కుమార్, సహాయ మున్సిపల్ కమిషనర్లు గంగన్న, వెంకటేష్, మధుసూదన్ రెడ్డి,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు..కీసరగుట్ట మహాశివరాత్రి జాతర ప్రతి ఏడాది భక్తి, వ్యాపార ఉత్సాహం కలిసిన మహోత్సవంగా నిలుస్తోంది. ఈసారి కూడా భక్తుల రాకతో కీసరగుట్ట ఆధ్యాత్మిక క్షేత్రం ఉత్సవ శోభతో కళకళలాడనుంది..

## మేడారం జాతర హుండీల
# ఆదాయం రూ.13 కోట్లు

**హనుమకొండ, సిటీ టైమ్స్**

ఆసియాలోనే అతిపెద్ద జాతరగా పేరొందిన మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర హుండీ లెక్కింపు ప్రక్రియ బుధవారంతో ముగిసింది. ఈ నెల 5వ తేదీ నుంచి హనుమకొండలోని టీటీడీ కల్యాణ మండపంలో లెక్కింపు ప్రక్రియను కొనసాగించారు. మొత్తం 828 హుండీలను తెరిచి నగదు, ఆభరణాలను లెక్కించారు.

**ఈసారి ఆదాయం ఎంతంటే..?**

వారం రోజుల పాటు సుమారు 400 మంది సిబ్బంది దేవాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య మేడారం హుండీలను లెక్కింపును పూర్తి చేశారు. ఈసారి మొత్తం రూ.13,25,83,269 ఆదాయం వచ్చినట్లు దేవదాయశాఖ అధికారులు వెల్లడించారు. హుండీల్లో నగదుతో పాటు విదేశీ కరెన్సీ, రద్దు నోట్లు, బంగారం, వెండి ఆభరణాలు కూడా ఉన్నాయి.
గత మహా జాతరలో 540 హుండీలను మాత్రమే ఏర్పాటు చేశారు. దీని ద్వారా రూ.13.25 కోట్ల ఆదాయం వచ్చింది. కానీ ఈసారి 828 హుండీలు ఏర్పాటు చేసినప్పటికీ దాదాపు సమాన స్థాయిలోనే ఆదాయం వచ్చింది. హుండీల సంఖ్యను పెంచినప్పటికీ... ఆదాయం పెరుగుదల పరిమితంగానే ఉంది. ఇక హుండీల్లో వచ్చిన నగదు, ఆభరణాలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం బ్యాంకుల్లో జమ చేయనున్నట్లు దేవాదాయ శాఖ అధికారులు ప్రకటించారు. సమ్మక్క సారలమ్మ మేడారం జాతరకు వచ్చే భక్తుల సంఖ్య నిత్యం పెరుగుతూ వస్తోంది. ప్రతి రెండేళ్లకోసారి జరిగే ఈ మహా జాతరకు అనేక రాష్ట్రాల నుంచి భక్తులు వస్తుంటారు. 2018లో రూ. 8.14 కోట్ల ఆదాయం రాగా... 2020లో రూ. 9.87 కోట్లు, 2022లో రూ. 12.45 కోట్ల ఆదాయం వచ్చింది.
గతంతో పోల్చితే ఈసారి మరింత ఎక్కువ ఆదాయం రావొచ్చని అధికారులు అంచనా వేశారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని మేడారంలో అభివృద్ధి పనులను కూడా చేపట్టింది. ఈసారి భక్తులు ఎక్కువగా వస్తారని... ఆదాయం కూడా పెరుగొచ్చని భావించారు. కానీ దాదాపుగా 2024లో వచ్చిన ఆదాయం మాదిరిగానే ఈసారి కూడా కానుకులు వచ్చాయి. మేడారంలో గద్దెల విస్తరణ చేపట్టడంతో... మేడారం రూపురేఖలు మారిపోయాయి. శాశ్వత ప్రతిపాదికన రోడ్ల నిర్మాణంతో పాటు మరికొన్ని పనులు చేపట్టారు. ఫలితంగా గతంతో పోల్చితే మేడారంలో చాలా సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయి. ప్రస్తుతం కూడా కొన్ని అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం కూడా ఆదివారం లేదా సెలవు దినాల్లో వచ్చే భక్తుల సంఖ్య ఎక్కువగానే ఉంటోంది.





# శివరాత్రి జోష్‌కీ... సరగుట్టలో ట్రాఫిక్ కంట్రోల్..




- **మహాశివరాత్రి రద్దీకి కీసరగుట్ట సిద్ధం...ఆరు రోజుల ట్రాఫిక్ ఆంక్షలు..**
- **భారీ వాహనాలకు నో ఎంట్రీ... కీలక మార్గాల్లో మళ్లింపులు అమలు..**
- **ఫిబ్రవరి 13–18 బ్రహ్మోత్సవాలు... భక్తుల భద్రతపై కట్టుదిట్టమైన బందోబస్తు..**
- **ముందస్తు ప్రణాళిక అవసరం...**

**ట్రాఫిక్ సూచనలు పాటించాలని అధికారుల విజ్ఞప్తి..**

**కీసరగుట్ట ఫిబ్రవరి 12, ( సిటీ టైమ్స్ ) :**

కీసరగుట్టలోని రామలింగేశ్వర ఆలయంలో ఫిబ్రవరి 15న నిర్వహించనున్న మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. ఫిబ్రవరి 13 నుంచి 18 వరకు ఆరు రోజుల పాటు బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగనున్నాయి. వేలాదిమంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో రాకపోకల నియంత్రణకు ప్రత్యేక చర్యలు అమల్లోకి తెచ్చారు.. జవహర్‌నగర్ పరిధిలో వాహనాల రాకపోకలపై ప్రత్యేక ఆంక్షలు విధిస్తూ, ముఖ్యంగా భారీ వాహనాల మళ్లింపులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. భక్తుల సౌకర్యం, భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు..

**భారీ వాహనాల మళ్లింపులు ఇలా...**

ఫిబ్రవరి 13 నుంచి 18 వరకు ఆరు రోజుల పాటు భారీ వాహనాలను కీసర గ్రామం వైపు అనుమతించరు..బాహ్య వలయ మార్గం లేదా చేర్యాల చౌరస్తా వైపు నుంచి వచ్చే భారీ వాహనాలను కీసర గ్రామం దిశగా అనుమతించరు. వాటిని కీసర సమీప వలయ మార్గం వద్ద ఘట్‌కేసర్ లేదా షామీర్‌పేట్ దిశగా మళ్లిస్తారు..ఉద్దేమర్రి, బొమ్మలరామారం ప్రాంతాల నుంచి వచ్చే భారీ వాహనాలను కీసర గ్రామ చౌరస్తా వైపు అనుమతించకుండా రంగాపురం చౌరస్తా వద్ద నుంచి ప్రత్యామ్నాయ మార్గాలకు మళ్లిస్తారు..షామీర్‌పేట్ నుంచి కీసర గ్రామ చౌరస్తా వైపు వచ్చే భారీ వాహనాలను యాద్గారిపల్లి వద్ద నుంచి ఘట్‌కేసర్ దిశగా మళ్లించి, వలయ మార్గ సేవా రహదారి లేదా చీర్యాల్ మీదుగా ఈసీఐఎల్ వైపు దారి మళ్లిస్తారు..బోగారం ప్రాంతం నుంచి వచ్చే భారీ వాహనాలను వన్నెగూడ చౌరస్తా వద్ద నుంచి కీసర దయారా మీదుగా వలయ మార్గం వైపు, అక్కడి నుంచి ఘట్‌కేసర్ లేదా షామీర్‌పేట్ దిశలకు మళ్లిస్తారు..

**భక్తులకు ప్రత్యేక సూచనలు..**

మహాశివరాత్రి రోజున లక్షలాది భక్తులు ఆలయానికి తరలివచ్చే అవకాశం ఉన్నందున వ్యక్తిగత వాహనాల కంటే సామూహిక రవాణా సౌకర్యాలు వినియోగించుకోవాలని సూచించారు..ఆలయ పరిసరాల్లో తాత్కాలిక నిలుపుదల స్థలాలు ఏర్పాటు చేస్తున్నారు..భక్తుల కోసం తాగునీరు, వైద్య శిబిరాలు, భద్రతా బందోబస్తు, మార్గదర్శక బోర్డులు ఏర్పాటు చేయబడుతున్నాయి..రాకపోకల మార్పులను గమనించి ముందస్తుగా ప్రయాణ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, ట్రాఫిక్ సిబ్బందికి సహకరించాలని పోలీస్ పైఅధికారులు విజ్ఞప్తి చేశారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కీసరగుట్ట ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడనుండగా, భక్తుల భద్రతకే ప్రధాన ప్రాధాన్యతనిస్తూ యంత్రాంగం అప్రమత్తంగా ఉందని ట్రాఫిక్ విభాగం తెలిపింది..



## మునిసిపల్ పోరులో సయోధ్యకు
# సిద్ధమైన బిజెపి టిఆర్ఎస్?

- **కాంగ్రెస్ కు స్వతహాగా మెజారిటీ వస్తేనే దక్కనున్న పగ్గాలు?**
- **బిజెపి టిఆర్ఎస్ లకు కలిపి మెజారిటీ వస్తే చెరొక పీఠం?**
- **హుజురాబాద్ పీఠం బిజెపికి..**
- **జమ్మికుంట పీఠం టిఆర్ఎస్ పార్టీకి?**
- **ఉత్కంఠకు దారితీస్తే కీలకం కానున్న ఎమ్మెల్యే ఓటు?**
- **అంచనాలకు అందని ఓటరు నాడి!**

**హుజురాబాద్ ఫిబ్రవరి 13**







**సిటీ టైమ్స్ ప్రత్యేక ప్రతినిధి**

రాష్ట్రవ్యాప్తం మాదిరిగానే హుజురాబాద్ జమ్మికుంట మున్సిపాలిటీలకు జరిగిన మునిసిపల్ ఎన్నికల పోరులో ఏ పార్టీకి మెజారిటీ వస్తుందో పరిశీలకులు అంచనా వేయలేక పోతున్నారు. జమ్మికుంటలో 30 వార్డులకు... హుజురాబాద్ లో 30 వార్డులకు కలిపి 60 కౌన్సిలర్ స్థానాల కోసం కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ పార్టీల నుండి 180 అభ్యర్థులు బరిలోకి దిగడం.. ప్రధాన పార్టీల నుండి టికెట్లు ఆశించి భంగపడిన వారు రెబల్స్ గా పోటీలో ఉండడం.. ఇండిపెండెంట్ అభ్యర్థులు కూడా ఈ పర్యాయం పెద్ద ఎత్తున తమ అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి ఎన్నికల బరిలోకి దిగడంతో భారీగా ఓట్లు చీలే అవకాశాలు కనబడుతున్నాయి. కేంద్రమంత్రి బండి సంజయ్ జమ్మికుంట హుజురాబాద్ మునిసిపాలిటీలలో విజయం సాధించడం కోసం చివరి నిమిషం వరకు సర్వశక్తులను దార పోశారు. తన అనుచరులను రంగంలోకి దింపి ప్రతిరోజు లేటెస్ట్ రిపోర్టును తెప్పించుకుంటూ అందుకు అనుగుణంగా అభ్యర్థులకు అవసరమైన ఆర్థికపరమైన హంగులను బండి సంజయ్ సమకూర్చారు. ఈ రెండు మున్సిపాలిటీలలో కచ్చితంగా గెలుస్తామని భావించిన కౌన్సిలర్లకు బిజెపి పార్టీ అన్ని విధాలుగా సహకారం అందించినట్లు ఆ పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. ఇకపోతే కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న ప్రణవ్ బాబు గతంలో కంటే భిన్నంగా ఈ మున్సిపల్ పోరులో కొంత దూకుడును ప్రదర్శించినట్లు కనపడింది. ఆయనకు తోడుగా జూబ్లీహిల్స్ నూతన శాసనసభ్యుడైన నవీన్ యాదవ్ తో పాటు.. రాష్ట్ర మంత్రివర్యులు శ్రీధర్ బాబు.. పొన్నం ప్రభాకర్ లు .. జిల్లాకు చెందిన కాంగ్రెస్ ముఖ్య నేతలు హుజురాబాద్ లో పర్యటించి కాంగ్రెస్ అభ్యర్థుల విజయం కోసం ముమ్మర ప్రచారాన్ని చేశారు. ముఖ్యంగా హుజురాబాద్ జమ్మికుంట మున్సిపాలిటీల ఎన్నికల పర్యవేక్షణ కోసం అధిష్టానం ఆదేశాల ప్రకారం రంగంలోకి దిగిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ రెండు రోజులపాటు హుజూరాబాద్ జమ్మికుంటలో తిష్ట వేసి బరిలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థులతో వ్యక్తిగతంగా మాట్లాడి వారికి కావలసిన హంగులను కల్పించినట్లు తెలుస్తోంది. ఇకపోతే స్థానిక శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి అన్ని తానై తన పార్టీ అభ్యర్థుల విజయం కోసం బాధ్యతలు అన్నింటిని తానే స్వీకరించడం గమనించవలసిన విషయం. హుజురాబాద్ జమ్మికుంట ప్రాంతాలు మున్సిపాలిటీగా ఏర్పడిన తర్వాత రెండు పర్యాయాలు జరిగిన మున్సిపల్ పోరులో ఈ రెండు స్థానాలను టిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుని 10 సంవత్సరాల పాటు ఆ పార్టీ పాలన కొనసాగించింది. ముచ్చటగా మూడవ పర్యాయం జరుగుతున్న ప్రస్తుతం మున్సిపల్ పోరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రణవ్ బాబుకు సవాల్ గా నిలిచింది. జమ్మికుంట మున్సిపల్ పీఠాన్ని.. హుజురాబాద్ మున్సిపల్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాలంటే ఒంటరిగా 16 నుండి 17 స్థానాలను ఆ పార్టీ కైవసం చేసుకోవలసిన పరిస్థితి ఏర్పడుతున్నది. ఆ మార్క్ చేరుకోకపోతే ఈ రెండు స్థానాలు ప్రత్యర్థులకు దక్కే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**అందరి దృష్టి బిజెపి అభ్యర్థుల గెలుపు పైననే?**

ఎన్నడూ లేని విధంగా హుజురాబాద్ జమ్మికుంట మున్సిపాలిటీలలో భారతీయ జనతా పార్టీకి చెందిన అభ్యర్థులు హుజురాబాద్ లో నలుగురైదుగురు..అలాగే జమ్మికుంటలో నలు గురైదుగురు విజయం సాధించినట్లయితే రాజకీయాలు వేడెక్కే అవకాశం ఉంది. రాష్ట్ర రాజకీయాలను పరిశీలించినట్లయితే కాంగ్రెస్ పార్టీని డిఫెన్స్ లో పెట్టడం కోసం తప్పనిసరి పరిస్థితులలో బిజెపి టీఆర్ఎస్ పార్టీలు పరస్పర సహకారాన్ని అందిపుచ్చుకునే అవకాశం ఉన్నట్లు పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. ఒకవేళ కాంగ్రెస్ పార్టీకి కచ్చితంగా కావలసిన మెజారిటీ వచ్చినట్లయితే ఎక్స్ అఫీషియల్ హోదాలో ఎమ్మెల్యే ఓటు కీలక కాబోయే అవకాశం ఉందంటున్నారు. జమ్మికుంట లో కానీ... హుజురాబాద్ లో కానీ కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన మెజారిటీ లభించకపోతే పరస్పర సహకారం చేసుకోవాలని బిజెపి టీఆర్ఎస్ పార్టీలు వ్యూహాత్మకంగా ఇప్పటికే సభలో జరుగుతున్నట్లు తెలుస్తోంది. హంగు దిశగా ఫలితాలు వెలువడినట్లయితే హుజురాబాద్ మునిసిపాలిటీ భారతీయ జనతా పార్టీ కోరుతున్నట్లు ఆ పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. హుజురాబాద్ మున్సిపాలిటీ తమకు వదిలేసి.. జమ్మికుంట మున్సిపాలిటీ మీరు తీసుకోవాలని కేంద్ర మంత్రి ప్రతిపాదించే అవకాశం ఉన్నట్లు తాజాగా పొలిటికల్ సర్కిల్ లో చర్చ జరుగుతున్నది. బిజెపి టీఆర్ఎస్ కలయిక సక్సెస్ కావాలంటే కాంగ్రెస్ పార్టీకి హుజురాబాద్ జమ్మికుంట మున్సిపాలిటీలలో స్పష్టమైన మెజారిటీ రానప్పుడే ఆ రెండు పార్టీల ఆశలు నెరవేరే అవకాశం ఉంటుంది. పోలింగ్ సరళిని బట్టి చూస్తే కాంగ్రెస్ పార్టీ చివరి నిమిషంలో బాగా పుంజుకున్నట్లు.. ప్రత్యర్థులకు గట్టి పోటీ ఇచ్చినట్లు ప్రచారం జరిగింది. ఇకపోతే అందరి దృష్టి కొంతమంది ప్రముఖుల గెలుపు ఓటములు ఎలాగ ఉంటాయో అనేదానిపై గత 48 గంటలుగా చర్చ జరుగుతోంది. వీరిలో ప్రముఖంగా మాజీ చైర్మన్ వడ్లూరు విజయ కుమార్.. ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర మాజీ చైర్పర్సన్ బండ శ్రీనివాస్... కొలిపాక శ్రీనివాస్.. చింత శ్రీనివాస్.. మెట్టుపల్లి రవీందర్రావు.. పాల కిషన్.. మారేపల్లి సుశీల.. ములుగు పూర్ణ చందర్ సృజన తదితరుల పేర్లు ప్రముఖంగా వినబడుతున్నాయి. వీరిలో ఎందరు విజయం సాధిస్తారో వేచి చూడాల్సి ఉంది. ఏ ఒక్క పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాకపోతే... హంగు దిశగా ఫలితాలు వచ్చినట్లయితే లక్షల్లో బీర సారాలు జరిగే అవకాశాలు ఉంటాయని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. కొత్తగా కాంగ్రెస్ పార్టీ నుండి అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి రంగంలోకి దిగిన విద్యావేత్త సుహాసిని గెలుపొందే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా కార్మికుల ఐక్య గర్జన






- శేరిలింగంపల్లిలో విజయవంతంగా కార్మిక సంఘాల నిరసన
- దేశవ్యాప్త సమ్మెకు మద్దతుగా మియాపూర్‌లో కార్మికుల ఆందోళన
- 4లేబర్ కోడ్లు కార్మిక హక్కులను దెబ్బతీస్తాయని నాయకుల విమర్శ
- కనీస వేతనం, ఈఎస్ఐ–పీఎఫ్ అమలు, ప్రమాద మరణాలకు పరిహారం డిమాండ్

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 12 (సిటీటైమ్స్):**

శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని మియాపూర్ సర్కిల్ అంబేద్కర్ విగ్రహం వద్ద దేశ వ్యాప్తంగా కార్మిక సంఘాలు పిలుపునిచ్చిన సమ్మెకు మద్దతుగా కార్మికులు భారీ నిరసన చేపట్టారు. దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మిక వర్గం హక్కులు, సంక్షేమం, భద్రత వంటి అంశాలపై ఇటీవల వెలువడుతున్న విధానాలు ఆందోళన కలిగిస్తున్నాయని నాయకులు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలనుకుంటున్న నాలుగు లేబర్ కోడ్లు కార్మికుల హక్కులను కుదించేలా ఉన్నాయని, ఎనిమిది గంటల పని విధానాన్ని పొడిగించే అవకాశాలు కల్పించడం, యూనియన్ హక్కులను పరిమితం చేయడం, సమాన పనికి సమాన వేతనం అమలుకు అడ్డంకులు ఏర్పడేలా చేయడం వంటి అంశాలు తీవ్ర ప్రభావం చూపుతాయని ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా కొంగర కృష్ణ, చందు యాదవ్, సంజీవరెడ్డి, దానయ్యలు మాట్లాడుతూ.. కార్మిక వర్గం ఎన్నో దశాబ్దాల పోరాటాల ఫలితంగా సాధించుకున్న హక్కులను బలహీనపరిచే నిర్ణయాలను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులందరికీ కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించాలని, ఈఎస్ఐ–పీఎఫ్ పథకాలను కచ్చితంగా అమలు చేయాలని, ప్రమాదవశాత్తు మరణించిన కార్మిక కుటుంబాలకు కనీసం రూ.25 లక్షల పరిహారం అందించే విధానం తీసుకురావాలని కోరారు.

అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, మున్సిపల్ కార్మికులు, వాటర్ బోర్డు సిబ్బంది, విద్యుత్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు. ఐఎన్టీయూసీ, ఏఐటీయూసీ, సిఐటియు, ఏఐసీటియు తదితర కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమాన్ని దెబ్బతీసే నిర్ణయాలపై దేశవ్యాప్తంగా పోరాటాలు మరింత ఉధృతం అవుతాయని హెచ్చరించారు. కార్యక్రమంలో వివిధ కార్మిక, రైతు సంఘాల ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్మిక హక్కుల విషయంలో ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయాలు తీసుకోకపోతే ఈ నిరసనలు రాష్ట్రం నుంచి దేశవ్యాప్తంగా మరింత విస్తరించే అవకాశం ఉందని హెచ్చరించారు.



# నాకు ఎలాంటి సంబంధం లేదు

**హైదరాబాద్, సిటీ టైమ్స్**

మక్తల్ మున్సిపల్ బీజేపీ అభ్యర్థి మహదేవప్ప మృతిపై రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి స్పందించారు. మహదేవప్ప మృతితో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. తనకు నేను ఎప్పుడు ఫోన్ చేయలేదన్నారు. కావాలంటే తన కాల్‌డేటాను చెక్ చేసుకోవచ్చని మంత్రి తెలిపారు. పోస్ట్‌మార్టం రిపోర్ట్‌లో పూర్తి వివరాలు తెలుస్తాయని మంత్రి పేర్కొన్నారు. కాగా, పోలింగ్‌కు కొద్ది గంటల ముందే అనూహ్యంగా బీజేపీ వార్డు అభ్యర్థి ఎరుకలి మహదేవప్ప(45) బలవన్మరణానికి పాల్పడటం తీవ్ర కలకలం రేపింది.మంగళవారం నారాయణపేట జిల్లా మక్తల్ మున్సిపాలిటీలో ఈ ఘటన జరిగింది. 'ప్రచారం నుంచి తప్పుకో.. లేకపోతే నీ అంతుచూస్తా'మని మంత్రి వాకిటి శ్రీహరి బెదిరించడం వల్లే మహదేవప్ప ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి బంధువులు ఆరోపించారు. కొద్దిరోజుల నుంచి కాంగ్రెస్ నాయకులు కూ డా ప్రచారం నుంచి తప్పుకోవాలంటూ బెదిరిస్తున్నారని.. తాను గెలిచినా బతకనివ్వరని చెప్పిన కొన్ని గంటల్లోనే ఇలా జరిగిందంటూ మృతుడి భార్య సత్యమ్మ చెబుతూ కన్నీటిపర్యంతమైన విషయం తెలిసిందే.

## 44వేలకు పైగా జర్నలిస్టులకు

# అక్రిడిటేషన్ కార్డులు

**హైదరాబాద్, సిటీ టైమ్స్**

రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకూ అక్రిడిటేషన్ కార్డు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డిగారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో పనిచేస్తోందని పేర్కొన్నారు. అక్రిడిటేషన్ కార్డుల జారీ విధానం, అక్రిడిటేషన్ కమిటీ ఏర్పాటు తదితర అంశాలపై గురువారం సచివాలయంలోని తన కార్యాలయంలో సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్ సిహెచ్. ప్రియాంక, ముఖ్యమంత్రి సిపిఆర్‌వో శ్రీ జి. మల్సూర్‌లతో మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా సాగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. అక్రిడిటేషన్ కార్డుల జారీకి సంబంధించి ప్రభుత్వం ముందుగా జి.ఓ. 252 జారీ చేసినట్లు మంత్రి తెలిపారు. అనంతరం జర్నలిస్టు సంఘాలతో సమావేశమై వారి సూచనలు, అభిప్రాయాలను సవివరంగా పరిగణనలోకి తీసుకొని అవసరమైన సవరణలు చేసి జి.ఓ. 103ను జారీ చేసినట్లు వెల్లడించారు. ఈ సవరణల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా మరియు డిజిటల్ మీడియా విభాగాల్లో మొత్తం 44,706
అక్రిడిటేషన్ కార్డులు పొందే అవకాశం కలుగుతుందని తెలిపారు. గతంలో సుమారు 23 వేల మందికి మాత్రమే అక్రిడిటేషన్ కార్డులు ఉండగా, తాజా నిర్ణయంతో దాదాపు 21 వేలకు పైగా కార్డుల సంఖ్య పెరుగుతుందని మంత్రి వివరించారు.

2.50 లక్షల పైగా సర్క్యులేషన్ ఉన్న 8 పత్రికలకు 6,256 కార్డులు, 75 వేల నుండి 2.50 లక్షల వరకు సర్క్యులేషన్ ఉన్న24 పత్రికలకు 17,784 కార్డులు , 25001 నుంచి 75 వేల వరకు సర్క్యులేషన్ ఉన్న 30 పత్రికలకు 3,390, అదేవిధంగా 15001 నుంచి 25000 వరకు సర్క్యులేషన్ ఉన్న 169 చిన్న పత్రికలకు 11,661 , 15వేలలోపు సర్క్యులేషన్ ఉన్న 113 చిన్న పత్రికలకు 226, పీరియాడికల్స్‌కు 624, 20 న్యూస్ ఏజన్సీలకు 68 అక్రిడిటేషన్‌లు పొందుతాయని తెలిపారు.
అలాగే 21 శాటిలైట్ ఛానళ్లకు 4,431 కార్డులు, 8 జాతీయ ఛానల్స్‌కు 32, వంద లోకల్ కేబుల్ ఛానళ్లకు 200 ,డిజిటల్ మీడియా విభాగానికి 10 కార్డులు మొత్తంగా 44,706 కార్డులు కేటాయించినట్లు తెలిపారు. ఇందులో రాష్ట్ర మరియు జిల్లా స్థాయిలో 16,056, నియోజకవర్గ మరియు మండల స్థాయిలో 28,650 మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అక్రిడిటేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని, అవసరాన్ని బట్టి మరోసారి సమావేశమై తదుపరి చర్యలు తీసుకోవాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభంగా ఉన్న మీడియా ప్రతినిధుల గౌరవం, భద్రత, సంక్షేమం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.






## ప్రజల విశ్వాసమే బలం...

# సేవలో 24 ఏళ్ల సైబరాబాద్ పోలీసింగ్





- ఆవిర్భావ దినోత్సవంతో కమిషనరేట్ వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు
- యువతతో సైక్లింగ్, ట్రాఫిక్ అవగాహన, సాంస్కృతిక కార్యక్రమాలు

**సైబరాబాద్, ఫిబ్రవరి 12 (సిటీటైమ్స్):**

వేగంగా విస్తరిస్తున్న ఐటీ కారిడార్, పెరుగుతున్న జనాభా, ఆధునిక నేరాల సవాళ్ల మధ్య శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తూ ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకున్న సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ 24వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. ఆధునిక పోలీసింగ్ విధానాలతో పాటు కమ్యూనిటీ పోలీసింగ్‌కు ప్రాధాన్యం ఇస్తూ ప్రజలకు చేరువ కావాలనే లక్ష్యంతో కమిషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. పోలీస్ స్టేషన్లలో జాతీయ పతాక ఆవిష్కరణలు నిర్వహించగా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. బాచుపల్లి పోలీస్ స్టేషన్‌లో విద్యార్థులతో కలిసి కార్యక్రమాలు నిర్వహించగా, రాయదుర్గం పోలీసులు మణికొండ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు. జీడిమెట్ల, మేడ్చల్ పరిధిలో ఆసుపత్రులు, ఆశ్రమాలను సందర్శించి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కమిషనరేట్ వ్యాప్తంగా రక్తదాన శిబిరాలు, మొక్కలు నాటడం, కమ్యూనిటీ సర్వీస్ కార్యక్రమాలు చేపట్టారు. మియాపూర్ ట్రాఫిక్ విభాగం ఆధ్వర్యంలో బీహెచ్ఈఎల్ ఫ్లైఓవర్ వద్ద ప్రత్యేక రహదారి భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెల్మెట్‌లు ధరించిన ద్విచక్ర వాహనదారులు, సీటుబెల్టులు వాడుతున్న కారు డ్రైవర్లు, నియమాలు పాటిస్తున్న ఆటో డ్రైవర్లను అభినందించి గులాబీ పువ్వులు అందజేశారు. బాధ్యతాయుత డ్రైవింగ్‌ను ప్రోత్సహించడం లక్ష్యమని అధికారులు తెలిపారు. ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నార్సింగి సైకిల్ ట్రాక్‌పై యువతతో కలిసి సైక్లింగ్ నిర్వహించారు. పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ స్వయంగా



పాల్గొని యువతకు భద్రతా చర్యలు, సైబర్ నేరాలపై అప్రమత్తత, ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. వివిధ విభాగాల డీసీపీలు, అధికారులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కూకట్‌పల్లి పరిధిలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులు దేశభక్తి గీతాలపై నృత్యాలు, మార్షల్ ఆర్ట్స్ ప్రదర్శనలు చేశారు. ఈ సందర్భంగా పోలీసింగ్ విధానాలు, కమిషనరేట్ చరిత్రపై అవగాహన కల్పించారు. గత 24 ఏళ్ల ప్రయాణంలో ప్రజల విశ్వాసమే పోలీసింగ్‌కు అసలైన బలం అని అధికారులు పేర్కొన్నారు. అదే నిబద్ధతతో భవిష్యత్తులోనూ భద్రత, సేవలలో ముందంజలో నిలుస్తామని స్పష్టం చేశారు.






# నగదు వాహనమే మాయం.. భద్రతా వ్యవస్థలపై ప్రశ్నలు

- ఏటీఎం వద్ద నగదు నింపుతున్న వేళ డ్రైవర్ పరార్
- సుమారు రూ.57 లక్షల నగదు ఎత్తుకెళ్లిన ఘటన
- జీపీఎస్‌తో వాహనం గుర్తింపు... నిందితుడి కోసం ప్రత్యేక బృందాల గాలింపు

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 12 (సిటీటైమ్స్):**

బ్యాంకుల నగదు రవాణా వ్యవస్థలు సాధారణంగా కట్టుదిట్టమైన భద్రతా నిబంధనల మధ్య జరుగుతాయి. నగదు తరలింపుకు ప్రత్యేకంగా రూపొందించిన సిఎంఎస్ వాహనాలు, ఆయుధధారులైన గార్డులు, కస్టోడియన్లు, నిర్దిష్ట రూట్ ప్లాన్, జీపీఎస్ పర్యవేక్షణ వంటి ఏర్పాట్లు తప్పనిసరిగా ఉంటాయి. ఇలాంటి వ్యవస్థల మధ్య కూడా నిర్లక్ష్యం లేదా ముందస్తు ప్రణాళికతో జరిగే చిన్న లోపం భారీ నష్టాలకు దారితీసే ప్రమాదం ఉందని గచ్చిబౌలి పరిధిలో చోటుచేసుకున్న తాజా ఘటన మరోసారి స్పష్టం చేసింది. గురువారం సాయంత్రం యాక్సిస్ బ్యాంక్‌కు చెందిన సిఎంఎస్ వాహనం గోపన్‌పల్లి గ్రామంలోని ఏటీఎం కేంద్రానికి చేరుకుని నగదు నింపే ప్రక్రియ చేపట్టింది. ఇద్దరు కస్టోడియన్లు ఏటీఎంలో నగదు నింపుతుండగా బయట గార్డు, డ్రైవర్ ఉన్నారు. కొద్దిసేపటికి గార్డు నీరు తీసుకురావడానికి వెళ్లిన సమయంలో డ్రైవర్ అజిత్ కుమార్ ఆ అవకాశాన్ని వినియోగించుకుని వాహనంతో అక్కడి నుంచి పరారైనట్లు పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న గచ్చిబౌలి పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని విచారణ ప్రారంభించారు. డ్రైవర్ మొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఉండటాన్ని గుర్తించిన పోలీసులు జీపీఎస్ సాయంతో వాహనాన్ని తెల్లాపూర్ గద్దర్ జంక్షన్ సమీపంలో గుర్తించారు. అయితే వాహనంలో ఉన్న సుమారు రూ.57 లక్షల నగదు తీసుకుని నిందితుడు పరారైనట్లు నిర్ధారణ అయింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసిన పోలీసులు నిందితుడి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. నగదు రవాణా విధానంలో భద్రతా లోపాలున్నాయా, లేక ముందస్తు ప్రణాళికతో జరిగిన చర్యా అనే కోణాల్లో కూడా దర్యాప్తు కొనసాగుతోంది. కట్టుదిట్టమైన భద్రతా వ్యవస్థల మధ్య జరిగిన ఈ ఘటన బ్యాంకుల నగదు రవాణా విధానాలపై మరోసారి సందేహాలు రేకెత్తిస్తోంది.







## కార్మికుల కష్టంతోనే ఈ దేశం నడుస్తోంది

### లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి

హైదరాబాద్, సిటీ టైమ్స్

కార్మికుల హక్కులను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తున్నారని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. ఆ హక్కు మోదీకి ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. కొత్తగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆటో, ఆర్టీసీ యూనియన్లు, వివిధ వర్గాల కార్మికులు, రైతు సంఘాలు, ప్రజా సంఘాలు, సీపీఐ, సీపీఎం, సీపీఐఎంఎల్ న్యూడెమెక్రసీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అనుబంధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన ఒక రోజు బంద్‌లో మహేశ్ గౌడ్ పాల్గొన్నారు. వీఎస్టీ నుంచి ఆర్టీసీక్రాస్ రోడ్ మీదుగా ఇందిరాపార్క్ వరకు భారీ ర్యాలీ తీశారు. అనంతరం ఇందిరాపార్క్ వద్ద ధర్నా నిర్వహించారు.

''కార్మికుల చెమట కష్టంతో ఈ దేశం నడుస్తోంది. కార్మికుల పరిపూర్ణమైన హక్కులను ప్రధాని మోదీ అదానీ, అంబానీలకు కట్టబెడుతున్నారు. దేశవ్యాప్తంగా సెంట్రల్ ట్రేడ్ యూనియన్ పిలుపుమేరకు కార్మికులు ధర్నా చేస్తున్నారు. ప్రధాని మోదీ ప్రభుత్వం పెట్టుబడి వ్యవస్థకు దారులు తెరిచింది. మోదీ, అమిత్ షాలను కేంద్రంలో రాహుల్ గాంధీ ధైర్యంగా ఎదుర్కొంటున్నారు. పేదల హక్కులను కాలరాయడమే కాకుండా.. నరేగా ఉపాధి హామీకి పథకానికి మహాత్మాగాంధీ పేరు తొలగించారు. కేంద్రం తీసుకువచ్చిన ఆ చట్టాలపై అసెంబ్లీలో చర్చిస్తాం. నాలుగు కోడ్‌ల రద్దు విషయంలో కాంగ్రెస్ పార్టీ కార్మికులకు సంపూర్ణ మద్దతు ఇస్తుంది. కాంగ్రెస్ పార్టీ కార్మికుల పక్షపాతి. ప్రధాని మోదీ దిగొచ్చి కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి. అప్పటి వరకు ఈ ఉద్యమం కొనసాగాలి'' అని మహేశ్ గౌడ్ అన్నారు.

## నేనే రాజు నేనే మంత్రి

న్యూఢిల్లీ, సిటీ టైమ్స్



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ టూర్‌లో ఉన్న మీడియాతో చిట్ చాట్ మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి.. తనకు ఎవరూ పోటీ కాదని తేల్చి చెప్పారు. తెలంగాణకు పదిన్నర ఏళ్ల పాటు తానే ముఖ్యమంత్రిగా ఉంటానని స్పష్టం చేసిన రేవంత్ రెడ్డి.. తెలంగాణకు నేనే రాజు.. నేనే మంత్రి అని వెల్లడించారు. దేశంలో 2029లో జమిలీ ఎన్నికలు రాబోతున్నాయని మరోసారి సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అదే సమయంలో కేసీఆర్ కుటుంబంపై స్పందించిన ముఖ్యమంత్రి.. తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు.. చివరి దశకు చేరినట్లు పేర్కొన్నారు. దర్యాప్తు ఆధారంగానే ఏ కేసులోనైనా ముందుకెళ్తామని స్పష్టం చేశారు.

మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తమకు ఎలాంటి కక్ష సాధింపు లేదని తేల్చి చెప్పిన రేవంత్ రెడ్డి.. ఒకవేళ కేసీఆర్‌ను జైలులో వేయాలని అనుకుంటే నిబంధనల ప్రకారమే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కేంద్ర ప్రభుత్వం.. బీఆర్ఎస్‌పై తీవ్ర ఆరోపణలు చేసినట్లు గుర్తు చేసిన రేవంత్ రెడ్డి.. కాళేశ్వరం అవినీతి కేసుతోపాటు.. ఫార్ములా ఈకార్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను విచారణ చేసిన ఈడీ అధికారులు.. కేసీఆర్, కేటీఆర్‌లను ఎందుకు విచారణ చేయడం లేదని ప్రశ్నించారు.

కేసీఆర్, హరీశ్ రావు కోరినట్లుగా ప్రభుత్వం నడువదని రేవంత్ రెడ్డి అన్నారు. కాళేశ్వరం అక్రమాలు, ఫార్ములా ఈరేసుపై కేంద్ర ప్రభుత్వం చర్యలు ఎక్కడా అని ప్రశ్నించారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను విచారించిన ఈడీ, కేటీఆర్‌ను ఎందుకు విచారించడం లేదో చెప్పాలన్నారు. త్వరలోనే అన్ని డాక్యుమెంట్లను సభలో పెడతానని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాం నుంచే సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం బకాయి ఉందని తెలిపారు. పదేళ్ల పాటు కేసీఆర్‌ను ఆ విషయం గురించి అడగకుండా కిషన్ రెడ్డి తనను అడుగుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

కేసీఆర్, హరీశ్ రావులు చెప్పినట్లు రాష్ట్ర ప్రభుత్వం నడవదని పేర్కొన్న రేవంత్ రెడ్డి.. త్వరలోనే అన్ని పత్రాలను సభలో ప్రవేశపెడతానని స్పష్టం చేశారు. సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం ఉన్న బకాయిలపై స్పందించిన ముఖ్యమంత్రి.. అవి కేసీఆర్ హయాం నుంచే ఉన్నాయని గుర్తు చేశారు. సింగరేణి బకాయిలను 10 ఏళ్లపాటు కేసీఆర్‌ను అడగకుండా.. ఇప్పుడు తనను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అడుగుతున్నారని నిలదీశారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎవరి ఫోన్లను ట్యాప్ చేయడం లేదని స్పష్టం చేసిన రేవంత్ రెడ్డి.. ట్యాప్ చేసి ఫోన్ సంభాషణలు వింటే ఆయుష్షు తగ్గుతుందని ఎద్దేవా చేశారు. ఫోన్ ట్యాపింగ్ చేసి ఇతరులు మాట్లాడిన కాల్స్ వినడం ఓ మానసిక రోగమని సెటైర్లు వేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి పూర్తిగా అధ్యయనం చేయాలని పేర్కొన్న రేవంత్ రెడ్డి.. ఆ బాధ్యత ఒక నిపుణుల కమిటీకి అప్పగించినట్లు తెలిపారు. 3 గేట్ల మరమ్మతుల తర్వాత కాళేశ్వరం ప్రాజెక్టు కూలితే.. దాన్ని తమపై వేయాలని బీఆర్ఎస్ ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు.

**2029 ఏప్రిల్‌లో జమిలి ఎన్నికలు**

దేశ వ్యాప్తంగా 2029 ఏప్రిల్‌లో జమిలి ఎన్నికలు జరుగుతాయని, అప్పుడే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ఉంటాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఢిల్లీలో కేంద్రమంత్రులను కలిసిన అనంతరం ఆయన మీడియాతో ఇష్టాగోష్టి నిర్వహించారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు బుల్లెట్ రైలు వచ్చిందని, హైదరాబాద్‌ను బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు హబ్‌గా మారుస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టుకు ఫ్యూచర్ సిటీ, ఎయిర్‌పోర్టు సమీపంలో 500700 ఎకరాలు ఇవ్వాలనుకుంటున్నట్టు చెప్పారు.

''ఎన్టీఆర్ జాతీయ నాయకుడు.. అమీర్‌పేటలో ఆయన విగ్రహం పెట్టి తీరుతాం. ఎన్టీఆర్‌కు భారత రత్న ఇవ్వాలని ప్రతిపాదిస్తా. నూటికి నూరు శాతం మా ప్రభుత్వంలో ఫోన్ ట్యాపింగ్ లేదు. నాలుగు గోడల మధ్య జరిగే వ్యవహారం నాకు అవసరం లేదు. నేను ప్రజల అభిప్రాయం మాత్రమే తెలుసుకుంటాను. ఎస్ఐబీలో పరికరాల మాయంతో ఫోన్ ట్యాపింగ్ కేసు బయటపడింది. ఎస్ఐబీ ఫిర్యాదుతోనే ఆ కేసు దర్యాప్తు జరుగుతోంది. కిషన్‌రెడ్డి లేఖ రాస్తే ఫోన్ ట్యాపింగ్ కేసు కూడా సీబీఐకి ఇస్తాం. నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుంది. మహిళా రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయి. 2018లో తెచ్చిన నిబంధనల మేరకే సింగరేణిలో టెండర్లు. సింగరేణి టెండర్లపై ప్రతి డాక్యుమెంట్‌ను అసెంబ్లీలో పెడతాం. ఆరోపణలు తప్పని తేలితే కిషన్‌రెడ్డి క్షమాపణలు చెబుతారా? సింగరేణి సంస్థ అప్పులు మా హయాంలో పెరగలేదు. సింగరేణికి కేసీఆర్ పెట్టిన బకాయిలే ఎక్కువ. సింగరేణి విషయంలో కేసీఆర్‌ను కిషన్‌రెడ్డి ఎందుకు ప్రశ్నించలేదు. మెత్తగా ఉన్నానని.. కిషన్‌రెడ్డి నన్ను మాత్రమే ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్‌కు రాజకీయ ప్రత్యర్థులే తప్ప.. శత్రువులు లేరు. కాళేశ్వరంపై సీబీఐ దర్యాప్తు కోరుతూ లేఖ రాసి 6 నెలలు అయ్యింది. దీనిపై కేంద్రం ఇంతవరకు ఎందుకు నిర్ణయం తీసుకోలేదు. విద్యుత్ కొనుగోలు వ్యవహారం కేసును త్వరలోనే సీబీఐకి ఇస్తాం'' అని సీఎం తెలిపారు.

## భారత్ ఆల్‌రౌండ్ షో..

# నమీబియా చిత్తు





క్రీడా ముచ్చట్లు

- 93 పరుగుల తేడాతో ఘన విజయం
- టీమ్‌ఇండియా.. నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 209 పరుగులు
- నమీబియా 18.2 ఓవర్లలో 116 పరుగులకు ఆలౌటైంది
- స్టీన్ కాంప్ (29) టాప్ స్కోరర్

ఢిల్లీ, సిటీ టైమ్స్

టీ20 ప్రపంచకప్ 2026 (T20 World Cup)లో టీమ్‌ఇండియా వరుసగా రెండో విజయం సాధించింది. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ మైదానం వేదికగా నమీబియాతో జరిగిన మ్యాచ్‌లో భారత్ 93 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్‌ఇండియా.. నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 209 పరుగులు చేసింది. లక్ష్యఛేదనలో నమీబియా 18.2 ఓవర్లలో 116 పరుగులకు ఆలౌటైంది. భారత బౌలర్ల దాటికి ప్రత్యర్థి బ్యాటర్లలో కనీసం ఒక్కరూ కూడా 30కిపైగా స్కోరు చేయలేదు. స్టీన్ కాంప్ (29) టాప్ స్కోరర్. ఫ్రైలింక్ (22), ఎరాస్మస్ (18), జాన్ నికోల్ (13) పరుగులు చేశారు. మిగతావారెవరూ చెప్పుకోదగ్గ స్కోరు చేయలేదు. భారత్ బౌలర్లలో వరుణ్ చక్రవర్తి 3 వికెట్లు పడగొట్టగా.. అక్షర్ పటేల్, హార్దిక్ పాండ్య 2, బుమ్రా, శివమ్ దూబె, అర్‌షదీప్ సింగ్ తలో వికెట్ తీశారు.

7 ఓవర్లకు 67/1తో ఉన్న నమీబియా తర్వాత వరుసగా వికెట్లు కోల్పోయింది. వరుణ్ చక్రవర్తి తన స్పెల్‌లో తొలి రెండు ఓవర్లలో స్టీన్‌క్యాంప్, నికోల్, స్మిట్ (0)ని పెవిలియన్‌కు పంపి ప్రత్యర్థి జట్టును కోలుకోలేని దెబ్బతీశాడు. అక్షర్ పటేల్ తన వరుస ఓవర్లలో ఎరాస్మస్, క్రుగర్‌ను ఔట్ చేశాడు. తర్వాత నమీబియా స్కోరు తగ్గింది. 17 ఓవర్‌లో రూబెన్‌ను బుమ్రా అద్భుతమైన యార్కర్‌తో క్లీన్‌బౌల్డ్ చేశాడు. 18 ఓవర్‌లో హార్దిక్ వరుస బంతుల్లో బెర్నార్డ్ (4), బెన్ షికోంగో (0) వెనక్కి పంపాడు. శివమ్ దూబె బౌలింగ్‌లో జేన్ గ్రీన్ (11) హిట్ వికెట్‌గా వెనుదిరగడంతో నమీబియా ఆలౌటైంది.

భారత బ్యాటర్లలో ఓపెనర్ ఇషాన్ కిషన్ (61; 24 బంతుల్లో 6×4,5×6), హార్దిక్ పాండ్య (52; 28 బంతుల్లో 4×4,4×6) అర్ధశతకాలతో చెలరేగారు. సంజు శాంసన్ (22), తిలక్ వర్మ (25), శివమ్ దూబె (23) కీలక ఇన్నింగ్స్ ఆడారు. ఇషాన్ దంచికొట్టడంతో భారత్ స్కోరు 7 ఓవర్లకే 100 దాటింది. దీంతో టీమ్‌ఇండియా 250కుపైగా స్కోరు సాధిస్తుందని అంతా భావించారు. కానీ, వరుస విరామాల్లో భారత్ వికెట్లు కోల్పోవడంతో స్కోరు వేగం నెమ్మదించింది. చివర్లో హార్దిక్ దూకుడుగా ఆడటంతో స్కోరు 200 దాటింది. నమీబియా బౌలర్లలో గెర్హార్డ్ ఎరాస్మస్ 4 వికెట్లు పడగొట్టగా.. బెన్ షికాంగో, జేజే స్మిత్, బెర్నార్డ్ తలో వికెట్ తీశారు. టీ20 ప్రపంచ కప్ చరిత్రలో పరుగుల పరంగా భారత్‌కిదే అతిపెద్ద విజయం.

## కూనలే అనుకుంటే..

# సత్తా చాటుతున్న చిన్న జట్లు!





టీ20 ప్రపంచకప్‌లో మొత్తంగా 20 జట్లు.. అందులో అసోసియేట్ దేశాలే పది.. ఆ జట్లు ఏమాత్రం పోటీ ఇస్తాయి? గ్రూప్ దశలో ఏం మజానిస్తాయి? అని సందేహించే ఉంటారు క్రికెట్ అభిమానులు. కానీ బలహీనం అనుకున్న జట్లు సత్తా చాటుతున్నాయి. ఏకపక్షం అనుకున్న మ్యాచ్‌లు హోరాహోరీగా సాగుతున్నాయి. చిన్న జట్లు ఉత్తమ ప్రదర్శన చేస్తున్నాయి కానీ.. విజయానికి, ఓటమికి మధ్య ఉన్న చిన్న గీతను మాత్రం దాటలేక పరాజయం పాలవుతున్నాయి.

**అనుభవలేమితో ఆఖర్లో తడబడి..**

ఈ సారి కొన్ని కారణాల వల్ల టీ20 ప్రపంచకప్ ఆరంభమవుతుంటే పెద్దగా సందడి కనిపించలేదు. కానీ టోర్నీలో తొలి నాలుగైదు రోజుల్లో మ్యాచ్‌లు సాగిన తీరు చూశాక క్రికెట్ అభిమానుల్లో ఆసక్తి పెరిగి ఉంటుంది. తొలి రెండు రోజుల్లో ఆరు మ్యాచ్‌లు జరగ్గా.. ఒక వైపు.. అన్నీ పెద్ద జట్లుంటే.. ఇంకో దిక్కు చిన్న జట్లే నిలిచాయి. జట్ల మధ్య అంతరాన్ని బట్టి చూస్తే మ్యాచ్‌లు ఏకపక్షంగా సాగి ఉండాలి. కానీ ఒక్కటంటే ఒక్కటీ అలా జరగలేదు. ఏ చిన్న జట్టూ అంత తేలిగ్గా ఓటమి అంగీకరించలేదు. బడా జట్లకు గట్టి పోటీనిచ్చాయి. కొన్ని జట్లు ప్రత్యర్థులకు ఓటమి భయాన్ని కలిగించాయి. విజయానికి చాలా దగ్గరగా వెళ్లాయి. కానీ అనుభవ లేమి వల్ల ఆఖర్లో తడబడి గెలుపు గీతను దాటలేకపోయాయి.

**తొలి మ్యాచ్‌లోనే..**

టోర్నీ తొలి మ్యాచ్‌లోనే పెద్ద సంచలనం నమోదు కావాల్సింది. నెదర్లాండ్స్‌తో 148 పరుగుల ఛేదనలో ఒక దశలో 114 పరుగులకే 7 వికెట్లు కోల్పోయిన పాక్.. ఓటమి బాటలో సాగింది. 2 ఓవర్లలో 29 పరుగులు చేయాల్సిన స్థితిలో ఆ జట్టు గెలవడం కష్టమే అనిపించింది. కానీ వాన్‌బీక్ 19వ ఓవర్లో తడబడడంతో మ్యాచ్ పాక్ వైపు మొగ్గింది. ఈ ఓవర్లో ఫహీమ్ అష్రాఫ్ 3 సిక్సర్లు, ఒక ఫోర్ కొట్టి మ్యాచ్‌ను పాక్ వైపు తిప్పాడు. ఈ ఒక్క ఓవర్ కొంచెం కట్టుదిట్టంగా వేసి ఉంటే పాక్‌కు పెద్ద షాక్ తగిలేది.

**ఆఖరి ఓవర్లలో..**

అదే రోజు వెస్టిండీస్‌కు స్కాట్లాండ్ గట్టి పోటీనే ఇచ్చింది. 183 పరుగుల ఛేదనలో 133/5తో లక్ష్యం దిశగా సాగింది. కానీ ఆఖరి ఓవర్లలో తడబాటుతో ఓటమి పాలైంది. శనివారం రాత్రి భారత జట్టుకు అమెరికా ఎలా ముచ్చెమటలు పట్టించిందో తెలిసిందే. అమెరికాతో రికార్డుల మోతే అనుకుంటే.. భారత్ 77 పరుగులకే 6 వికెట్లు కోల్పోయింది. ఈ స్థితిలో ఇండియా ఈ మ్యాచ్ గెలుస్తుందన్న ఆశలే లేవు. 130 స్కోరు కూడా కష్టంగా కనిపించిన మ్యాచ్‌లో సూర్యకుమార్ మెరుపుల పుణ్యమా అని జట్టు 161 పరుగులు చేసింది. బ్యాటింగ్‌లోనూ అమెరికా పోరాడినా.. భారత బౌలర్లు అవకాశమివ్వలేదు.

**టోర్నీకే హైలెట్..**

అలాగే ఇంగ్లాండ్- నేపాల్ మ్యాచ్ టోర్నీలోనే హైలైట్‌గా మిగిలిపోతుందనడంలో సందేహం లేదు. ఎదుట 185 పరుగుల భారీ లక్ష్యం నిలిచినా.. బెదరకుండా ఛేదనలో గొప్పగా పోరాడింది నేపాల్. ఇంగ్లిష్ బౌలర్లపై ఆ జట్టు బ్యాటర్లు ఎదురుదాడి చేసి జట్టును విజయానికి అత్యంత చేరువగా తీసుకెళ్లారు. 19 ఓవర్లలో 175 పరుగులు చేసిన జట్టు.. చివరి ఓవర్లో 10 పరుగులు చేయలేదా అనిపించింది. కానీ సామ్ కరన్ అద్భుతమైన యార్కర్లు వేయడంతో అప్పటిదాకా చెలరేగిన లోకేష్ బామ్.. ధాటిగా ఆడలేకపోయాడు. అనుభవ లేమి, ఒత్తిడి వల్ల సరైన షాట్లు ఆడలేకపోవడంతో నేపాల్ త్రుటిలో ఓటమి పాలైంది.

**ఐర్లాండ్ సైతం..**

అఫ్గానిస్థాన్‌ను ఇప్పుడు పసికూన అనలేం కానీ.. న్యూజిలాండ్‌తో పోలిస్తే చిన్న జట్టే. అయినా ప్రత్యర్థికి 183 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించి సవాలు విసిరింది అఫ్గాన్. ఛేదనలో 14 పరుగులకే 2 వికెట్లు తీసి విజయావకాశాలు కూడా సృష్టించుకుంది. కానీ టిమ్ సీఫర్ట్, గ్లెన్ ఫిలిఫ్స్‌ను అడ్డుకోలేకపోవడంతో ఓటమి తప్పలేదు. శ్రీలంకతో మ్యాచ్‌లో ఐర్లాండ్ సైతం విజయానికి దగ్గరగా వెళ్లింది. కానీ ఆఖర్లో తడబడి పరాజయం చవిచూసింది. ఇక అఫ్గాన్ తన రెండో మ్యాచ్‌లో.. దక్షిణాఫ్రికాకు ముచ్చెమటలు పట్టించింది. మ్యాచ్‌లో ఆ జట్టు ముందు 188 పరుగుల భారీ లక్ష్యం నిలిచినా.. బెదరలేదు. 3 బంతుల్లో 2 పరుగులు చేయాల్సిన స్థితిలో ఆ జట్టే గెలిచేలా కనిపించింది. కానీ ఆఖర్లో తడబడడంతో మ్యాచ్ టై అయింది. తొలి సూపర్ ఓవర్లో స్కోర్లు సమమవడంతో ఇంకో సూపర్ ఓవర్ అనివార్యమైంది. అందులో అఫ్గాన్ త్రుటిలో ఓడింది.

ఇలా టోర్నీలో చిన్న జట్ల ప్రదర్శన ఉత్తమంగానే సాగుతూ క్రికెట్ అభిమానులకు కిక్కిస్తోంది. టోర్నీ మీద ఆసక్తి పెంచుతోంది. ఇప్పటిదాకా మ్యాచ్‌లు జరిగిన తీరు చూశాక ఏ పెద్ద జట్టూ చిన్న జట్లను తేలిగ్గా తీసుకోదన్నది వాస్తవం.



# శక్తిమంతమైన కథలో?

' చిత్రంలో నదియాగా ప్రేక్షకుల్ని అలరించడానికి సన్నద్ధమవుతోంది అందాల తార కియారా అడ్వాణీ. ప్రస్తుతం మాతృత్వపు దశను ఆస్వాదిస్తున్న ఈమె.. ఇప్పుడు ఓ కొత్త చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. "బరేలీ కీ బర్ఫీ', 'పంగా' లాంటి హిట్ చిత్రాలను రూపొందించిన దర్శకురాలు అశ్వినీ అయ్యర్ తివారీతో ఓ ప్రాజెక్టు కోసం చేతులు కలిపిందట కియారా. "ఇప్పుడు రాబోయే ప్రాజెక్టు ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ దశలో ఉంది. ఇప్పటికే దీని గురించి కియారా, దర్శకురాలి మధ్య చర్చలు పూర్తయ్యాయి. ఈ చిత్రాన్ని శక్తిమంతమైన మహిళా ప్రాధాన్య కథగా తీర్చిదిద్దనున్నారు. కియారా 'టాక్సిక్' చిత్ర షూటింగ్‌ను పూర్తి చేసిన తర్వాత ఈ సినిమా చిత్రీకరణ ప్రారంభించాలని చిత్రబృందం సన్నాహాలు చేస్తుంది. త్వరలో ఈ ప్రాజెక్టు గురించి అధికారిక ప్రకటన వెలువడే అవకాశాలున్నాయ"ని కియారా సన్నిహిత వర్గాలు తెలిపాయి.

## 'క' దర్శకులతో సాయితేజ్

రెండేళ్లుగా 'సంబరాల ఏటిగట్టు' సినిమాతోనే ప్రయాణం చేస్తున్నారు కథానాయకుడు సాయిదుర్గాతేజ్. భారీ స్థాయిలో రూపొందుతున్న ఆ చిత్రం తుదిదశకు చేరుకోవడంతో, ఇప్పుడు ఆయన కొత్త సినిమాని ఆరంభించడానికి సిద్ధమయ్యారు. 'క' సినిమాతో విజయాన్ని అందుకున్న దర్శకద్వయం సుజిత్, సందీప్ చెప్పిన కథకు సాయిదుర్గా తేజ్ పచ్చజెండా ఊపారు. ఈ కలయికలో సినిమా ఉగాది రోజున ప్రారంభం కానున్నట్టు సమాచారం. 'మన శంకరవరప్రసాద్‌గారు'తో విజయాన్ని అందుకున్న షైన్ స్క్రీన్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మించనుంది.



## వివాదంలో సింగర్ ఉదిత్ నారాయణ్

ప్రముఖ గాయకుడు ఉదిత్ నారాయణ్ వివాదంలో చిక్కుకున్నారు. ఆయన మొదటి భార్య రంజన ఝా బిహార్‌లోని మహిళా పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించారు. ఉదిత్ నారాయణ్, ఆయన ఇద్దరు సోదరులతో పాటు, ఆయన రెండో భార్య పైనా ఆరోపణలు చేశారు. 1996లో చెకప్ కోసం తనను వారంతా కలిసి ఆసుపత్రికి తీసుకెళ్లారని అక్కడ తన అనుమతి లేకుండానే గర్భాశయాన్ని తొలగించారని పోలీసులకు రంజన ఫిర్యాదు చేశారు. దీనిపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. గతేడాది కూడా ఉదిత్ నారాయణ్ వివాదంలో చిక్కుకొన్న విషయం తెలిసిందే. కాన్సర్ట్‌లో భాగంగా తనతో ఫొటోలు తీసుకునేందుకు ఆసక్తి చూపించిన మహిళా అభిమానిని ఆయన ముద్దు పెట్టుకోవడం అప్పట్లో చర్చనీయాంశమైంది. ఆయన తీరును తప్పుబడుతూ పలువురు విమర్శల వర్షం కురిపించారు. దీనిపై ఆయన తర్వాత వివరణ ఇచ్చారు. తనకు వేరే ఉద్దేశం లేదన్నారు. అభిమానులపై తనకున్న ప్రేమను తెలియజేస్తూనే తాను ఇలా చేశానని అన్నారు. అందమైన ప్రేమరాణి', 'అందాల ఆడబొమ్మ', 'కీరవాణి రాగంలో', 'పసిఫిక్‌లో దూకేయ్‌మంటే', 'అమ్మాయే సన్నగా'.. ఇలా ఎన్నో మధురమైన పాటలు పాడి తెలుగు ప్రేక్షకులకు చేరువయ్యారు గాయకుడు ఉదిత్ నారాయణ్. ఇటీవల కూడా 'మన శంకర వరప్రసాద్ గారు'లో 'మీసాల పిల్లా..' పాటతో అలరించారు.



## డాక్టర్ శ్రీలీల ఎంబీబీఎస్

యాక్టర్ శ్రీలీల డాక్టర్ అయ్యారు. ఓ పక్క నటిస్తూనే వైద్య విద్య అభ్యసిస్తున్న ఆమె ఇటీవల ముంబయిలో జరిగిన విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో పట్టా అందుకున్నారు. దీనికి సంబంధించిన ఫొటోలు సామాజిక మాధ్యమాల వేదికగా వైరల్‌గా మారాయి. ఈ నేపథ్యంలో డాక్టర్ శ్రీలీల అంటూ సోషల్‌మీడియాలో శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. "అమ్మమ్మ పడిపోయినప్పుడు నాకు ఏం చేయాలో అర్థం కాలేదు. అన్నయ్య వచ్చి చిన్నపాటి వైద్యం చేశాక ఆమె మామూలు స్థితిలోకి వచ్చింది. దాంతో వైద్యురాలిని కావాలని అప్పుడే నిర్ణయించుకున్నాన"ని శ్రీలీల ఓ సందర్భంలో వెల్లడించిన సంగతి తెలిసిందే. కన్నడలోని 'కిస్' చిత్రంలో వెండితెరపై హీరోయిన్‌గా పరిచయమైన శ్రీలీల యువ కథానాయకులతోపాటు అగ్ర తారల సరసన అవకాశాలను అందిపుచ్చుకుంటోంది. ఇటీవల 'పరాశక్తి'లో కనిపించిన ఆమె.. పవన్ కల్యాణ్ సరసన 'ఉస్తాద్ భగత్ సింగ్'లో కనిపించనున్నారు.





## వైబ్ మ్యాచ్ అయితేనే పెళ్లి

లావణ్య త్రిపాఠి, దేవ్ మోహన్ ప్రధాన పాత్రల్లో రానున్న చిత్రం 'సతీ లీలావతి' . తాతినేని సత్య ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. మార్చి 6న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా చిత్రబృందం ప్రెస్‌మీట్ నిర్వహించి ఆసక్తికర విషయాలు పంచుకుంది. ఎప్పుడూ ఒకరికొకరు సపోర్ట్ చేసుకుంటూ ఉండాలి. భార్యాభర్తలిద్దరూ స్నేహితులుగా ఉంటే జీవితం ఆనందంగా సాగుతుంది.నటిస్తూనే ఉంటాను. ప్రస్తుతం బాబుతో కుదరడం లేదు కాబట్టి ప్రాజెక్ట్‌లు కొంచెం ఆలస్యమవుతున్నాయి. నాకు అన్ని జానర్ సినిమాల్లో నటించడం ఇష్టం. కామెడీ, హారర్ అంటే ఆసక్తి ఎక్కువ.అలాంటి కుటుంబంలో భాగమవడం నా అదృష్టంగా భావిస్తున్నాను. మేమంతా రామ్‌చరణ్ దంపతులకు కవలలు పుట్టారని ఆనందిస్తుంటే ఆ సమయంలో ఒక వ్యక్తి పెట్టిన పోస్ట్ ఇబ్బందిగా అనిపించింది. అందుకే అలా రిప్లై ఇచ్చాను. నా కుటుంబం గురించి ఏదైనా తప్పుగా మాట్లాడితే నేను ఊరుకోను.మా బాబు వాయువ్ తేజ్ మేమిద్దరం ఒకరికి ఒకరం ఇచ్చుకున్న బహుమతే. మొదటిరోజు దర్శకుడు ఒక యాక్షన్ సన్నివేశం ప్లాన్ చేశారు. నాకు భయం వేసింది. డైరెక్టర్ దగ్గరకు వెళ్లి నేను ప్రెగ్నెంట్ అని చెప్పా.. ఆయన షాక్ అయ్యారు. అప్పటివరకూ ఎవరికీ తెలియదు. ఆ తర్వాత కూడా ఎవరికీ చెప్పలేదు. జాగ్రత్తగా చూసుకున్నారు. ప్రెగ్నెన్సీతోనే చిత్రం మొత్తం పూర్తి చేశా. మంచి వ్యక్తి అయితే కచ్చితంగా చేసుకోవచ్చు. కాకపోతే కొంచెం టైమ్ తీసుకుని అతడి గురించి తెలుసుకొని ముందడుగు వేయాలి. మన వైబ్‌కు మ్యాచ్ అవుతారో, లేదో చూశాక పెళ్లి చేసుకోవాలి. నేను మ్యారెజ్ చేసుకోవడానికి 7 ఏళ్ల సమయం తీసుకున్నా.నాకు పెళ్లి అయి రెండేళ్లే అయింది. ఇలాంటివాటికి పెద్దపెద్ద జవాబులు ఇవ్వలేను. ఇద్దరూ ఆనందంగా ఉండాలంటే సహనం ముఖ్యమని మాత్రం చెబుతాను. వరుణ్ నా జీవితంలోకి రావడం నా అదృష్టంగా భావిస్తున్నా.మంచి కథ ఉంటే కచ్చితంగా చేస్తాను.

## ఇది నా కుమార్తెకు ఇస్తున్న కానుక



'సీతా పయనం' ఓ డిఫరెంట్ జానర్. నా కూతుర్ని పాజిటివిటీ ఉన్న ఓ మంచి కథతో పరిచయం చేయాలనుకున్నాను. దానికి కార్యరూపమే ఈ సినిమా. ఇది నా కుమార్తెకు నేనిస్తున్న బహుమతి. ఇందులో ఐశ్వర్యను చూసి అంతా మెచ్చుకుంటారు. ముఖ్యంగా సత్యరాజ్ కాంబినేషన్ సీన్స్ ఈ సినిమాకు హైలైట్. నిరంజన్ అద్భుతంగా నటించాడు. ప్రతి ఒక్కరూ ప్రేమించేలా ప్రకాష్‌రాజ్ పాత్ర ఉంటుంది. నేను, ధృవ అతిథిపాత్రల్లో కనిపిస్తాం. సాంకేతికంగా అన్ని విధాలా సినిమా ఆకట్టుకుంటుంది.' అని అర్జున్ సర్జా అన్నారు. ఆయన స్వీయ దర్శకత్వంలో నిర్మించిన చిత్రం 'సీతా పయనం'. నిరంజన్, ఐశ్వర్య అర్జున్ జంటగా తెరకెక్కిన ఈ ఫీల్‌గుడ్ ప్రేమకథ ఈ నెల 14న ప్రేమికుల రోజు కానుకగా విడుదల కానున్నది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రీరిలీజ్ ఈవెంట్‌లో అర్జున్ మాట్లాడారు. ప్రముఖ నటుడు బ్రహ్మానందం ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసి చిత్రబృందానికి శుభాకాంక్షలు అందించారు. ఇది తనకు కేవలం సినిమా మాత్రమే కాదని, ఓ ఎమోషన్ అనీ ఐశ్వర్య అర్జున్ భావోద్వేగానికి లోనయ్యారు.

Printed, Published and Owned by **B.PRAMOD KUMAR**, B258, Phase1, Vanasthalipuram, Hyderabad 70. Printed at Garuda Printers, Plot No.91, Sri Ramnagar Colony, Kharmanghat, Hyderabad500035, Telangana. Published at H.No. B258, Phase1, Vanasthalipuram, Hyderabad500070, Telangana. Editor : **N.Ramakrishna Reddy**, email: citytimestd@gmail.com, **RNI: APTEL/2001/5896**